

నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు ఆవశ్యం.



# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 193 • పేజీలు : 8 • శుక్రవారం 5 ఏప్రిల్ 2024 • వెల : రూ. 5.00 Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur|Ongole| Nellore Tirupati




## ప్రజలకు సేవ చేయాలి..

ప్రజాగళం' సభలో తెదేపా అధినేత చంద్రబాబు

- వైకాపా డీఎన్ఏలోనే శవరాజకీయం
- అంధకారంలోకి ప్రజల భవిష్యత్తు...
- హత్యలు, శవరాజకీయాలు చేసేవారు ప్రజలకు కావాలా?
- వాలంటీరు వ్యవస్థకు నేను వ్యతిరేకం కాదు..
- రైతు కూలీల కోసం కార్పొరేషన్..
- రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్
- మా ప్రభుత్వం వచ్చాక వాలంటీరు వ్యవస్థను కొనసాగిస్తాం..
- తెదేపా వచ్చాక రూ.4వేల చొప్పున పింఛను ఇస్తాం..
- మా ప్రభుత్వం ఏర్పాటు కాగానే పేదలకు రెండు సెంట్ల భూమి ఇస్తాం..

**కొవ్వూరు,ఏప్రిల్ 4 (ఆంధ్రపత్రిక):** జగన్ విధ్వంస పాలకుడిగా రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, ప్రజల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టారని తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు ధ్వజమెత్తారు. తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరులో నిర్వహించిన 'ప్రజాగళం' సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. 'వైకాపా డీఎన్ఏలోనే శవరాజకీయం ఉంది. తండ్రి లేరు.. బాబాయిను చంపా రంటూ జగన్ ఓట్లు అడిగారు. రక్తంలో మునిగిన వైకాపాకు ఓట్లు మిగతా 7లో



## మన భవిష్యత్ నిర్ణయించే ఎన్నికలు

నాయుడుపేట మేమంతా సిద్ధం సభలో జగన్ పిలుపు

- మంచిచేసే మనకు...మోసం చేసే బాబుకు మధ్య యుద్ధం
- కేవలం ఎమ్మెల్యేలు, ఎంపిలను ఎన్నుకోవడం కాదు..
- మనలను మనం గెలిపించుకునేందుకు సిద్ధం కావాలి
- చారిత్రక విజయానికి సిద్ధం కండి
- ఒకటో తేదీన వలంటీర్ల రూపంలో పెన్షన్లు ఇంటి వద్దకే అందించాం..
- మూడు సెంట్ల స్థలం ఇస్తా అన్నాడు.. కనీసం సెంటు స్థలం అయినా ఇచ్చాడా?
- మళ్లీ మన ప్రభుత్వమే రాబోతోంది.. తొలి సంతకం వలంటీర్ వ్యవస్థపైనే..

**తిరుపతి,ఏప్రిల్ 4 (ఆంధ్రపత్రిక):** మరో ఐదు వారాల్లో ఎన్నికలనే కురుక్షేత్ర మహాసంగ్రామం జరగ నుందని, మేము చేస్తున్న మంచిని చూసి ఆదరించాలని సిఎం జగన్ పిలుపునిచ్చారు. ప్రతీవర్గం మంచి చేసే మనం.. మోసం చేసే చంద్రబాబు కూటమి తలపడతున్నాం. జగన్‌ను ఓడించాలని వాళ్లు.. పేదలను గెలిపించాలని మనం. మరో చారిత్రక విజయం దక్కించు కోవడం కోసం సిద్ధమా? అని నాయుడుపేట ప్రజా ప్రభంజనంను ఉద్దేశించి మిగతా 7లో

## అవినాష్‌రెడ్డి బెయిల్ రద్దు చేయాలి: సిబిఐ






**హైదరాబాద్,ఏప్రిల్ 4 (ఆంధ్రపత్రిక):** అవినాష్‌రెడ్డి బెయిల్ రద్దు చేయాలని కోరుతూ.. వివేకా హత్యకేసులో అప్రూవర్ దస్తగిరి వేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో సీబీఐ గురువారం కౌంటరు దాఖలు చేసింది. వైఎస్ అవినాష్‌రెడ్డి ముందస్తు బెయిల్ రద్దు చేయాలని సీబీఐ కోరింది. హైకోర్టు విధించిన బెయిల్ షరతులు ఆయన మిగతా 7లో

## రాహుల్ ఆస్తుల విలువ 20కోట్లు..

**సొంత ఇల్లు, వాహనం లేదని అఫిడవిట్**

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 4 :** కాంగ్రెస్ సీనియర్ రాహుల్ గాంధీ లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్ నుంచి పోటీ చేయనున్నారు. బుధవారం ఆయన నామినేషన్‌తో పాటు ఆఆస్తులకు సంబంధించిన అఫిడవిట్ దాఖలు చేశారు. ఆయన మొత్తం ఆస్తుల విలువ రూ.20 కోట్లు. సొంత వాహనం,ప్లాట్ లేవని ఆ అఫిడవిట్‌లో పేర్కొన్నారు. ఈ రూ.20 కోట్లలో చరాస్తులు మిగతా 7లో



## కేజ్రీవాల్‌కు ఢిల్లీ కోర్టులో ఊరట

- సిఎం పదవి తొలగించాలన్న పిటిషన్ తిరస్కరణ...

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 4 :** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటూ తిహార్ జైలులో ఉన్న సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు కోర్టులో ఊరట లభించింది. జైలులో ఉన్న ఆయనను సీఎం పదవి నుంచి తొలగించాలని దాఖలైన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు మిగతా 7లో



## ఉల్లి ఎగుమతులపై నిషేధం...



- 5 దేశాలకు అనుమతి ఇచ్చిన కేంద్రం
- కేంద్రం ఉల్లి ఎగుమతులపై కీలక నిర్ణయం
- ఉల్లి ఎగుమతులపై నిరవధికంగా నిషేధం పొడగింపు
- రైతుల నుండి ఉల్లిపాయలను సేకరించడం ప్రారంభం..

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 4 :** సార్వత్రిక ఎన్నికల ముందు ఇటీవల కేంద్రం ఉల్లి ఎగుమతులపై కీలక నిర్ణయం తీసుకుంది. ఉల్లి ఎగుమతులపై నిరవధికంగా నిషేధాన్ని పొడగించింది. వరసగా రెండేళ్లుగా ఉల్లిపాయల పంట దిగుబడి తక్కువగా ఉంటుందనే వార్తల నేపథ్యంలో.. మిగతా 7లో

## వైసిపికి ఆమంచి రాజీనామా



- బాపట్ల జిల్లాలో వైసీపీకి భారీ షాక్
- తాను ఆశించిన టికెట్ దక్కకపోవడంతోనే రాజీనామా..
- 9న తన అనుచరులతో భేటీ అయ్యి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తా..

**అమరావతి, ఏప్రిల్ 4 (ఆంధ్రపత్రిక):** సార్వత్రిక ఎన్నికల వేళ ఏపీలోని బాపట్ల జిల్లాలో అధికార వైసీపీకి గట్టి ఎదురుదెబ్బ మిగతా 7లో

## అసలు కథ ముందుంది..

- గత 10 ఏళ్లు కేవలం ట్రైలర్ మాత్రమే..
- గత పదేళ్లలో దేశంలో అభివృద్ధి
- బీహార్ ప్రచార ర్యాలీలో ప్రధాని నరేంద్ర మోదీ






**జముయ్,ఏప్రిల్ 4 :** గత పదేళ్ల కాలంలో కేంద్రంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం చేసిన అభివృద్ధి కేవలం ట్రైలర్ మాత్రమే అని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. మూడో సారి గెలిచిన తర్వాత అసలైన అభివృద్ధి చేసి చూపిస్తామని, హామీలను నెరవేరుస్తామని మిగతా 7లో

## ఎపిని మనమే కాపాడాలి



- నంద్యాల జిల్లాల్లో నిజం గెలవాలి..
- వైసిపి చేసే ప్రతీ తప్పును చంద్రబాబుపై నెట్టేస్తున్నారు..
- చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి

**కడప, ఏప్రిల్ 4 (ఆంధ్రపత్రిక):** టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి జిల్లా పర్యటన కొనసాగుతోంది. మండుటెండను కూడా లెక్క చేయకుండా మిగతా 7లో

## పవన్ కార్యకర్తలను కలుసుకోరు



- పవన్ బ్లేడ్ బ్యాచ్ అంటూ వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదం..
- మేము ప్రజల్లోనే తిరుగుతున్నాం కాదా.. తమపై బ్లేడ్ బ్యాచ్ దాడులు ఎందుకు చేయలేదు...
- ముద్రగడ పద్మనాభం ఆరోపణలు

**అమరావతి, ఏప్రిల్ 4 (ఆంధ్రపత్రిక):** జనసేన అధినేత పవన్‌పై వైసీపీ నేత ముద్రగడ పద్మనాభం మండిపడ్డారు. కార్యకర్తలను మిగతా 7లో

## మరో రెండు స్థానాల్లో అభ్యర్థుల ప్రకటన





- అవనిగడ్డ నుంచి మండలి బుద్ధప్రసాద్‌కి చోటు...
- రైల్వేకోడూరులో యనమల స్థానంలో అరవ శ్రీధర్ ఎంపిక
- అధికారిక ప్రకటన విడుదల చేసిన జనసేన..

**అమరావతి, ఏప్రిల్ 4 (ఆంధ్రపత్రిక):** ఎన్నికలు దగ్గరపడుతుంటంతో జనసేన అధినేత పవన్ కల్యాణ్ కొన్ని స్థానాల్లో మార్పులు చేర్పులు చేపట్టారు. తాజాగా తన పార్టీ నుంచి పోటీ చేయనున్న మరో ఇద్దరు అభ్యర్థుల పేర్లను ఖరారు చేశారు. ఈ మేరకు ఒక ప్రకటన మిగతా 7లో

## ఆగని చంద్రబాబు అరాచకాలు..



- పెన్షన్లు ఆపించిన ఘనుడు బాబు..
- చంద్రబాబు మొసలి కన్నీరును ప్రజలు నమ్మరు..
- ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి

**అమరావతి, ఏప్రిల్ 4 (ఆంధ్రపత్రిక):** చంద్రబాబు స్వార్థంతో ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. ఆ స్వార్థంతోనే మిగతా 7లో



## సందేశ్‌ఖాలీ ఘటన..

- సందేశ్‌ఖాలీ ఘటనపై హైకోర్టు ఆగ్రహం
- ప్రభుత్వానికి ఇది సిగ్గుచేటన్న ధర్మాసనం
- టీఎంసీ నేత షేక్ షాజహాన్ అకృత్యాలపై మండిపాటు
- నిందితుడిని పట్టుకునేందుకు 55 రోజులు కాలయపాన
- మమతా బెనర్జీ ప్రభుత్వ తీరుపై ఆక్షేపణ

**కోల్‌కతా, ఏప్రిల్ 4 :** పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంపై కోల్‌కతా హైకోర్టు గురువారం నాడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సందేశ్‌ఖాళి ఘటనకు సంబం ధించి అఫిడవిట్లపై చీఫ్ జస్టిస్ టీఎస్ శివజ్ఞానం నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. సందేశ్‌ఖాళిలో మిగతా 7లో

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# ఆకలికి పూర్ణకుంభంలా!

"ఆకలికి పూర్ణకుంభంలా.. చీకటికి జ్ఞానబింబంలా.." అని ఓ గజల్ లో డాక్టర్ సి నారాయణరెడ్డి అన్నట్లు కోట్లాదిమంది పేదలకు అన్నం పెడుతూ, చీకటి జీవితాల్లో వెలుగులు నింపుతున్న 'అక్షయపాత్ర ఫౌండేషన్' కృషిని ప్రపంచమంతా మరోసారి గుర్తించింది.ఐక్యరాజ్యసమితి వేదికగా 'ఆహార భద్రత -సుస్థిరాభివృద్ధి సాధనలో భారత్ విజయాలు' అని శీర్షికన జరిగిన కార్యక్రమం అనేక దేశాలకు కనువిప్పు కలిగిస్తూ,భవిష్యత్తును దిశానిర్దేశం చేసింది. అక్షయపాత్ర ఫౌండేషన్ 400వ కోటి భోజనాన్ని వడ్డించిన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ సేవా సంస్థ ఇప్పటి వరకూ 400కోట్లమందికి అన్నం పెట్టింది."అన్నం పరబ్రహ్మ స్వరూపం" అంటారు. పరబ్రహ్మ తత్త్వానికి అక్షయపాత్ర అపురూప ప్రతిరూపంగా నిలిచింది.భారత ప్రధాని నరేంద్రమోదీ తన సందేశాన్ని వీడియో రూపంలో అందిస్తూ అక్షయపాత్ర ఫౌండేషన్ తో తనకున్న అనుబంధాన్ని,అనుభవాలను నెమరువేసుకుంటూ అభినందనలు అందించారు.అక్షయపాత్ర సంస్థకు మధు పండిత దాస అధ్యక్షుడుగా వున్నారు.ఈ సందర్భంలో రెండు ముఖ్యమైన అంశాలు చర్చకు వచ్చాయి. ఆహారభద్రత విషయంలో ప్రపంచ దేశాలు ఎట్లా వున్నాయి, భారతదేశం ఎక్కడుంది?అన్నది మొదటిది. సుస్థిరమైన అభివృద్ధి సాధించాలంటే ఆకలి నిర్మూలన కూడా అంతే అవసరం.అభివృద్ధి నిర్వచనంలో దీనికి నాల్గవ స్థానం ఉన్నప్పటికీ,ఆహారం లేకపోతే మనిషి మరణిస్తాడు. మానవ మనుగడే ఉండదు. ఆకలిసూచీలో భవిష్యత్తులో మనదేశం కూడా ప్రమాదంలో పడే అవకాశాలు వున్నాయని, ఇప్పటికే కొన్ని ప్రమాదఘంటికలు వినిపిస్తున్నాయని ఆ మధ్య ఒక కథనం వైరల్ అయ్యింది.దానిని మన వాళ్ళు కొట్టిపడేసినా,అప్రమత్తంగా ఉండాల్సిందే.ఆహారభద్రత విషయంలోనూ శాస్త్రవేత్తలు ఎప్పటి నుంచో హెచ్చరికలు జారవేస్తున్నారు. వ్యవసాయం దండగమారిలా కాకుండా,పండుగలా జరగాలి.రైతులకు వ్యవసాయం లాభసాటిగా వుండేలా ప్రభుత్వాల నుంచి పెద్దఎత్తున సహకారం అందాలి.అంతా కార్పొరేట్ మయమవుతున్ననేపథ్యంలో, ప్రభుత్వ విధానాలనుబడా కార్పొరేట్ వర్గాలే నియంత్రిస్తున్న వేళ సామాన్య రైతుకు, సగటు మనిషికి అభివృద్ధి అందనిద్రాక్ష కారాదు.ఇప్పటికే వ్యవసాయం కోసం వినియోగించని చాలా భూమి మన నేలపైనే వుంది.భూమిని సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవాలి.పంటను పండించే దశ నుంచి పంపకం, అమ్మకం, గిట్టుబాటు వరకూ వున్న ప్రతి దశలో ఆటంకాలన్నీ పోవాలి. దేశాల మధ్య వ్యవసాయ వాణిజ్యం ద్విగుణీకృతమవ్వాలి. అప్పుడెప్పుడో ఇందిరాగాంధీ "గరీబీ హటావో " అనే నినాదాన్ని వినిపించారు.నినాదం బలంగానే వినపడింది కానీ, ఇంకా దేశంలో పేదరికం పోలేదు. అట్లే ఆకలి చావులు ఆగలేదు. ఇప్పటికే ఎందరో రెండు పూటలా కడుపునిండా భోజనం చేయలేకపోతున్నారు.ఆకాశాన్ని అంటుతున్న ధరలు,ఖరీదైపోతున్న ప్రతి వ్యవస్థ నడుమ మానవవనరుల అభివృద్ధి, తద్వారా దేశ సమగ్రాభివృద్ధి ప్రశ్నార్ధకంగానే వుంది. కరువు రోజులను ఎన్నింటినో ప్రపంచం చూసింది. అందులో మన దేశం కూడా వుంది. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు, యుద్ధాలు జరిగినప్పుడు, ఆర్థిక మాంద్యం చుట్టుముట్టినప్పుడు, వ్యవసాయ ఉత్పత్తులు తగ్గినప్పుడు ఆకలి విలువ తెలుస్తుంది. ఆహార కొరత భయం చుట్టుముడుతుంది.పేద - ధనిక మధ్య వ్యత్యాసం కూడా గణనీయంగా పెరిగిపోతోంది.ఇది సమాజానికి, మానవ శాంతికి ఏ మాత్రం ఆరోగ్యకరమైన పరిణామం కాదు. ఆహార ఉత్పత్తి అభివృద్ధిని పెంచడంలో,ఆకలి బాధలను నిర్మూలించడంలో ప్రపంచ మానవాళి మొత్తం కలిసి సాగాలి.ప్రపంచం 2030 కల్లా సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో విఫలమైతే తన భవిష్యత్తును కోల్పోయినట్లేనని మేధావుల అభిప్రాయం.అట్లే,పౌష్టిక ఆహారం అంతే ముఖ్యం.అంతర్జాతీయ ఆకలి సూచీ -2023 పోయిన ఏడాది అక్టోబర్ లో ప్రకటించారు.125 దేశాల ఈ జాబితాలో మన దేశం 111 వ స్థానంలో నిలిచింది. పోషకాహార కొరత, పిల్లల్లో ఎదుగుదల మందగించడం,పిల్లలు కృశించిపోవడం,శిశుమరణాలు మొదలైన అంశాలను 'ఆకలి సూచీ' కి ప్రాతిపదికగా తీసుకుంటారు.ఇందులో భారతదేశం 28.7 స్కోరు సాధించింది. ఈ గణాంకాల ప్రకారం చూస్తే మనం వెనుకబడి వున్నామని అర్థం.స్థిరమైన ఆర్థిక అభివృద్ధి,పర్యావరణ పరిరక్షణ, సామాజిక శ్రేయస్సు మొదలైనవన్నీ సుస్థిరమైన అభివృద్ధిలో ముఖ్యమైన భాగాలు. వ్యవసాయంతో పాటు భూమిని సర్వతోముఖంగా సద్వినియోగం చేసుకోవడం కీలకం. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకుంటూ మనం ముందుకు సాగాలి. ఈ ప్రయాణంలో అందరూ భాగస్వామ్యులవ్వాలి.అధునాతన పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ వంటలోనూ,ఆహార పంపిణీలోనూ, వితరణలోనూ అగ్రభాగాన నిలుస్తూ,24 ఏళ్ళ ప్రయాణంలో 400 కోట్లమందికి భోజనం పెట్టడమే కాక,24వేల పాఠశాలల్లోని 21 లక్షలమంది విద్యార్థులకు అన్నపూర్ణగా ప్రేమను,సేవను చాటిచెప్పిన 'అక్షయపాత్ర' ఎందరికో ఆదర్శప్రాయం.

# సామాజిక సమానత్వమే ఆయన ఊపిరి..



బాబుజీగా ప్రసిద్ది చెందిన జగ్జీవన్ రామ్ అంటరానివారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత చిహ్నం. రాజకీయ, సామాజిక విప్లవ యోధుడు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎన్నో పోరాటాలు చేసిన సంఘ సంస్కర్త. ఆనాటి సమాజంలో చదువుకు దూరమై దుర్భర జీవితాన్ని గడుపుతున్న.. పీడిత దళిత దీన జనుల కోసం జీవితాంతం శ్రమించిన సంస్కరణల యోధుడాయన. అంటరానితనానికి వ్యతిరేకంగా, సామాజిక సమనాత్వానికి మద్దతుగా ఆయన నిరంతరం పోరాడారు. తాను చెప్పిన ఆదర్శాలను తు.చ.తప్పకుండా పాటించి.. బ్రిటిష్ వలస పాలన నుంచి విముక్తి కోసం అనుక్షణం శ్రమించారు. అతి పిన్న వయసులో మంత్రిగా, అతి ఎక్కువ కాలం చట్టసభ సభ్యునిగా, అతి ఎక్కువ శాఖల బాధ్యతలు చేపట్టిన మంత్రిగా అరుదైన రికార్డులు సొంతం చేసుకున్న బాబూ జగ్జీవన్‌రామ్ బీహార్‌లోని షాహాబాద్(ఇప్పుడు భోజ్‌పూర్) జిల్లాలోని చంద్వా అనే చిన్న గ్రామంలో 1908 ఏప్రిల్ 5న జన్మించారు. ఆయన తండ్రి శోభిరామ్, తల్లి బసంతి దేవి. ఆయనకు అన్నయ్య సంత్ లాల్ తోపాటు ముగ్గురు అక్కచెల్లెళ్లు ఉన్నారు. శోబీరామ్ మొదట బ్రిటీష్ సైన్యంలో ఉద్యోగం పొందినా వలస పాలకుల విధానాలు నచ్చక ఉద్యోగానికి స్వస్తి పలికి సొంత గ్రామమైన చాంద్వాలో తమకున్న కొద్దిపాటి పొలంలో వ్యవసాయం చేస్తూ జీవనం సాగించేవారు. వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తూ నమ్మిన సిద్ధాంతాల ప్రకారం తన కొడుకులను ఆయన తీర్చిదిద్దారు. మానవతావాదం, ఆదర్శవాదం తదితర విలువలను జగ్జీవన్ రామ్ తండ్రి నుంచే నేర్చుకున్నారు. చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయిన జగ్జీవన్? రామ్? కుటుంబం ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంది. తల్లి వసంతి దేవి వాటన్నింటినీ ఎదుర్కొంటూ జగ్జీవన్ రామ్ చదువుకునేందుకు ఎంతో కష్ట పడింది. ఇదే సమయంలో జగ్జీవన్‌రామ్‌కు కుల వివక్ష, సామాజిక అసమానతలకు సంబంధించిన ఎన్నో అనుభవాలు ఎదురయ్యాయి. ఈ క్రమంలో ఆయన చదువుకున్న పాఠశాలలోనే మొదటిసారిగా అంటరానితనాన్ని అనుభవించాడు. పాఠశాలలో విద్యార్థుల కోసం మంచినీటి సదుపాయాన్ని కల్పిస్తూ రెండు కడవలపై 'హిందూ పానీ', 'ముస్లిం పానీ' అని రాసి ఉంచేవారు. అయితే జగ్జీవన్ రామ్ హిందూ పానీలో మంచినీరు తాగారని హిందూ విద్యార్థులు ఆ కుండలోని నీరు త్రాగేవారు కాదు.ఈ ఉదంతంతో ఆగ్రహించిన బాబు ఒక రాయి విసిరి ఆ కుండను ముక్కముక్కలు చేశాడు. అప్పుడు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు 'హరిజన పానీ' అనే మరో కుండను ఏర్పాటుచేశాడు. జగ్జీవన్ రామ్ ఆ కుండని కూడా పగులకొట్టాడు. ఇక చేసేదేమీలేక ఆ పాఠశాల వారు ఒకే కుండను ఏర్పాటుచేశారు. ఈ సంఘటనలో జగ్జీవన్ రామ్ గెలిచినా ఆయన గుండె ఆవేదనతోనూ, కోపంతోనూ నిండిపోయింది. ఆ అనుభవాలే ఆయన దళిత జనుల జాగృతివైపు ముందుకు సాగడానికి ప్రేరణనిచ్చాయి. చిన్నతనం నుంచి తనకు ఎదురైన అంటరానితనం, కుల వివక్ష, సామాజిక అసమానతపై ఆయన తన నిరసన గళాన్ని వినిపిస్తూ వచ్చారు. సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాటాలు చేశారు. ఆ పోరాటాలే అణగారిన వర్గాల్లో సమానత్వాన్ని ప్రోత్సహించాలనే తపనకు ఆజ్యం పోశాయి. బనారస్ హిందూ యూనివర్సిటీలో ఉన్నప్పుడు షెడ్యూల్డ్ కులాలను ఏకీకృతం చేయడానికి, కలకత్తా యూనివర్సిటీలో అసమానతలు, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టారు. 1928లో మజ్దూర్ ర్యాలీలో జగ్జీవన్ రామ్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ దృష్టిలో పడ్డారు.దళిత హక్కుల కోసమే కాదు.. మానవతా కార్యక్రమాల్లోనూ ఆయన చురుకుగా పాల్గొనే వారు. తాను పాల్గొనడమే కాక అందరినీ చైతన్యపరిచే వారు.బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాల్లో ఆయన ఉత్సాహంగా పాల్గొనే వారు. సామాజిక సమానత్వంపై అందరినీ చైతన్య పరిచేందుకు 1934లో ఆలిండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్, అఖిల్ భారతీయ రవిదాస్ మహాసభలకు పునాది వేశారు. 1934లో భారీ భూకంపానికి బీహార్ అతలాకుతలమైతే సామాజికంగా సేవలందించి ఆర్తులను ఆదుకున్నారు. 1935 అక్టోబర్ 19న దళితులకు ఓటు హక్కు కోసం హమ్మండ్ కమిషన్ ముందు వాదనలు వినిపించారు. బ్రిటిష్ అధికారులపై అసమ్మతి చర్యలతో 1940లో అరెస్ట్ అయ్యారు. రాజ్యాంగ సభలో సభ్యుడిగా ఆయన పాత్ర ఎనలేనిది. దళితుల సామాజిక, రాజకీయ హక్కుల కోసం ఆయన వాదించారు. జాతిపిత మహాత్మాగాంధీ అభిప్రాయాలతో జగ్జీవన్ రామ్ ఎక్కువగా ఏకీభవించేవారు. అంటరానితనాన్ని నిర్మూలించడానికి గాంధీ చేసిన ప్రయత్నాల్లో ఆయన చురుగ్గా పాల్గొన్నారు. దేశ స్వాతంత్ర పోరాటంలోనూ ముందున్నారు. సత్యాగ్రహం, శాసనోల్లంఘన ఉద్యమం, క్విట్ ఇండియా వంటి ఉద్యమాల్లో గాంధీజీ వెంట నడిచారు. విద్యార్థి దశలోనే గాంధీజీ అహింసా మార్గానికి ఆకర్షితుడై 1930లో సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొని బ్రిటిష్ పోలీసులను ఎదిరించి లాఠీ దెబ్బలకు బెదరకుండా నిలబడ్డ నాటి అవిశ్రాంత సమరయోధుడాయన. 1946లో జవహర్ లాల్ నెహ్రూ ఏర్పాటు చేసిన తాత్కాలిక ప్రభుత్వ కేబినెట్‌లో అతి చిన్న వయసులో మంత్రి అయ్యారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశానికి తొలి కార్మిక మంత్రిగా ఎన్నో సంస్కరణలు తెచ్చారు. 1940 నుంచి 1977 వరకు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ(ఏఐసీసీ) అనుబంధ సభ్యునిగా, 1948 నుంచి 1977 వరకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ) ప్రతినిధిగా కూడా పనిచేశారు. కమ్యూనికేషన్స్, రైల్వే, రవాణా, ఆహార, వ్యవసాయం, రక్షణ వంటి కీలక శాఖల బాధ్యతలు కూడా నిర్వహించారు. దేశంలో హరిత విప్లవాన్ని విజయవంతం చేయడంలో ఆయన పోషించిన పాత్ర అత్యంత కీలకమైనది.? అలాగే జనతా పార్టీ ప్రభుత్వంలో 1977 నుంచి 1979 వరకు ఉప ప్రధానమంత్రిగా పనిచేశారు. వివక్షను ఎదుర్కొంటూ ఉపప్రధాని స్థాయికి రావడం జగ్జీవన్‌రామ్ అకుంఠిత దీక్ష, పట్టుదల, క్రమశిక్షణకు మారుపేరుగా చెప్పుకోవచ్చు. ఆయన కాంగ్రెస్(ఇందిరా) పార్టీ అధ్యక్షుడిగా కూడా పనిచేశారు. 1936 నుంచి 1986 వరకు ఐదు దశాబ్దాలకుపైగా చట్టసభ సభ్యుడిగా కొనసాగడం ప్రపంచ రికార్డు. స్వతంత్ర భారతదేశంలో తొలి ఎన్నికలు జరిగిన 1952 నుంచి ఆయన చనిపోయే 1986 వరకూ పార్లమెంట్? సభ్యుడిగా ఉన్నారు. దేశంలో ఎక్కువ కాలం పనిచేసిన కేబినెట్ మంత్రిగానూ ఆయన రికార్డు సృష్టించారు. ఆయన కుమార్తె మీరా కుమార్ 2009 మరియు 2014 మధ్య లోక్‌సభ స్పీకర్‌గా పనిచేశారు. దళితుల హక్కులను రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుపరిస్తే వాటిని చట్ట రూపంలో అమలుచేయడానికి జగ్జీవన్‌రామ్ చేసిన కృషి శ్లాఘనీయం. ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేసిన జగ్జీవన్ రామ్ 1986 జూలై 6న పరమపదించారు. అవమానాలు, ఆటంకాలను విజయాలుగా మలుచుకున్న నిజమైన దేశ భక్తుడు జగ్జీవన్‌రామ్. అందరితోనూ ఆప్యాయంగా బాబూజీ అని పిలిపించుకున్న ఆయన నడిచిన బాట.. అనుసరించిన ఆదర్శాలు.. చూపిన సంస్కరణ మార్గాలనూ గుర్తుచేసుకుంటూ.. ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**దాసరి దుర్గా ప్రసాద్**

# శ్రీరామనవమి నాడు జన్మించిన
# శ్రీభాష్యం అప్పలాచార్యులు



ఐదేళ్ళ వయసులో 'ముకుందమాల' నేర్చుకున్నారు. ఎనిమిదేళ్ళ వయసులో 'ద్రావిడ ప్రబంధ నిత్యానుసంధాన' గ్రంథం పఠించారు. ఏకసంథాగ్రహి అనిపించుకున్నారు. పదమూడవ ఏటనే వివాహం చేసుకున్నారు. పద్దెనిమిదివ ఏట పుట్టగొండ దేవస్థానం సంస్కృత పాఠశాల ఉపాధ్యాయునిగా ఉద్యోగం ప్రారంభించారు. 29 ఏళ్ల వయసులో సంస్కృత పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా బాధ్యతలు చేపట్టారు. "నీళతుంగ సప్తగిరి తటీ. ." అంటూ 30 రోజుల పాటు వ్యాఖ్యానం వినిపించారు. శ్రోతల్ని మైమరపింపజేశారు శ్రీభాష్యం అప్పలాచార్యులు. శ్రీభాష్యం అప్పలాచార్యులు 1922 ఏప్రిల్ 6న జన్మించారు. ఆ రోజు శ్రీరామనవమి పుణ్యదినం. విశాఖపట్నం జిల్లా, గోస్తనీ నదీ తీరాన గల 'పద్మనాభం' అనే పుణ్యక్షేత్రం వారి జన్మస్థలం. తల్లి తిరువేంగళమ్మ, తండ్రి శ్రీనివాసాచార్యులు. వీరిది పండిత వంశం. అప్పలాచార్యులకు అక్షరాభ్యాసం ఈడు వచ్చేసరికి అనేక గ్రంథాలు వల్లె వేయగల పాండిత్యం సముపార్జించుకున్నారు. వీరి తల్లివేంగళమ్మ తనయునకు పురాణేతిహాసాలను నేర్పటంలో ముందుండేవారు. ఐదేళ్ళ వయసు వచ్చేసరికి 'ముకుందమాల'ను నేర్చుకుని చుట్టుప్రక్కల వారికి వినిపిస్తుండేవారు. 'శబ్దమంజరి', 'రఘువంశం' లాంటి అపురూప గ్రంథాలను కూడా ఔపోసన పట్టారు. మెలుగు నరసింహాచార్యులు అనే పండితుని వద్ద శిష్యరికం చేశారు. ఆయన వద్ద 'ద్రావిడ ప్రబంధ నిత్యానుసంధాన గ్రంథం' పఠించారు. అప్పటికి అప్పలాచార్య వయసు ఎనిమిదేళ్ళు. అటు తర్వాత విజయనగరంలోని ఉద్దండ పండితుల వద్ద శిష్యరికం చేసే అపూర్వ అవకాశం అందివచ్చింది. అక్కడి సంస్కృత పాఠశాలలో 'మహా మహోపాధ్యాయ' బిరుదాంకితులు తాతా సుబ్బారావు శాస్త్రి, పేరి వేంకటేశ్వర శాస్త్రి, అప్పల జోగన్న శాస్త్రి, కందాడై వేంకట రామ చార్యులు, కర్ని శ్రీరామమూర్తి, గంటి సూర్యనారాయణ శాస్త్రి వంటి మహామహులు కొనసాగుతున్నారు. వారి వద్ద శిష్యరికం చేసే అపురూప అవకాశం అప్పలాచార్యులకు లభించింది. వ్యాకరణ, న్యాయ, మీమాంస శాస్త్రాలు చదివి నిష్ణాతులనిపించుకున్నారు.అప్పలాచార్యులు విద్యార్థిగా కొనసాగుతున్న కాలంలో తిరువేంగళమ్మను వివాహమాడారు. అప్పటికి వారి వయసు 13 ఏళ్ళు మాత్రమే. అనంతరం గుంటూరు జిల్లా, నడిరెడ్డిపాడులోని వాసుదేవ పీఠాధిపతి తెలికిచర్ల కందాళ గోపాలాచార్యుల సన్నిధిలో సంస్కృత, ద్రావిడ వేదాంతాలను అధ్యయనం చేశారు. 'ప్రౌఢ మనోహరం', 'శబ్దరత్నం', 'పరభాషేందు శేఖరము', 'భూషణ సారం', 'అర్థ సంగ్రహం', 'గౌతమ ధర్మ సూత్రాలు' ఆయనకు కరతలామలక గ్రంథాలయ్యాయి. విజయనగరం సంస్కృత పాఠశాలలో చదివి, ఆంధ్ర విశ్వవిద్యాలయము నుండి 'వ్యాకరణ విద్యాప్రవీణ', 'భాషాప్రవీణ' లాంటి పత్రాలు అందుకున్నారు.ఆ తర్వాత కాశీ విశ్వవిద్యాలయం నుండి సంస్కృతంలో యం.ఏ. పట్టా అందుకున్నారు. 1940లో తూర్పు గోదావరి జిల్లా, పుట్టగొండ దేవస్థానం సంస్కృత పాఠశాలలో ఉపాధ్యాయునిగా చేరి ఉద్యోగ జీవితం ప్రారంభించారు. అప్పటికి వారి వయసు 18 ఏళ్ళు మాత్రమే. అటు తర్వాత విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో ప్రభుత్వ కళాశాలలో సంస్కృతోపన్యాసకులుగా కొనసాగారు. ఆ తర్వాత బెనారస్ విశ్వవిద్యాలయం నుంచి సంస్కృతంలో స్నాతకోత్సవ పట్టా అందుకున్నారు. మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో సంస్కృత ఉపన్యాసకునిగా కొంతకాలం కొనసాగారు. కాకినాడ, రాజమండ్రి ప్రభుత్వ కళాశాలల్లో సంస్కృత ఉపాధ్యాయునిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఉత్తమ ఉపదేశకులుగా కీర్తినార్జించి 1977లో పదవీవిరమణ చేశారు అప్పలాచార్యులు.అభిజ్ఞాన శాకుంతలం, మేఘసందేశం వంటి కావ్యాలపైన ఉపన్యాసాలు అందించారు. వాటి రచయిత కాళిదాసు దృక్పథాలను శ్రోతలకు చక్కగా వినిపించేవారు. ఉపనిషత్తులు, రామాయణం, భగవద్గీత, తిరుప్పావై, ద్రవిడ ప్రబంధాలపై సుదీర్ఘ ఉపన్యాసాలిచ్చి శ్రోతలను రంజింపజేశారు. 'ప్రవచన శిరోమణి'గా గుర్తింపు పొందారు. ధనుర్మాసంలో ఆకాశవాణి నుంచి 30 రోజులు అనుదినం ప్రవచనాలు అందించి శ్రోతలను మైమరపింపజేశారు. అలాంటి కార్యక్రమం నిర్వహించబడిన పండితుడు తెలుగులో మరొకరు కనిపించకపోవడం విశేషంగా చెపుతారు. రామాయణ ప్రవచన ప్రసంగాలలో వీరిది 'ఒక విశేష ప్రతిపత్తి, ఒక విలక్షణ ముద్ర' అని మేధావులు సైతం కొనియాడారు.'ఆపదామపహర్తారం దాతారం సర్వసంపదాం, లోకాభిరామం శ్రీరామం భూయో భూయో నమామ్యహం. . .' అంటూ ప్రార్థనతో అప్పలాచార్యులు రామాయణ ప్రవచనం ప్రారంభించగానే సభాప్రాంగణంలోని ప్రజానీకం భక్తిపారవశ్యంతో ఊగిపోయేవారు. తెలుగునాటకే పరిమితం కాకుండా, ఇతర రాష్ట్రాల్లో కూడా వారు ప్రజ్ఞ, ప్రభావాలు వెదజల్లుతూ తెలుగు భాష ఔన్నత్యాన్ని వికసింపజేస్తూ ప్రసంగాలు చేసేవారు. దాదాపు నాలుగు దశాబ్దాలు వారి రామాయణ ప్రవచన మహాయజ్ఞం అత్యంత మనోహరంగా, కడు రమణీయంగా కొనసాగింది. వీరి మొట్టమొదటి ప్రసంగం ఆపద్ధర్మంగా జరిగిందని మేధావులు అభిప్రాయపడ్డారు. కాకినాడ ప్రభుత్వ కళాశాలలో శ్రీభాష్యం అప్పలాచార్యులు పనిచేస్తున్న కాలంలో కళాశాల వార్షికోత్సవం రోజు దేవులపల్లి కృష్ణశాస్త్రి ప్రసంగించాల్సి వుంది. ఆయనకు ఏవో ఇబ్బందులెదురై ఆనాటి కార్యక్రమానికి రాలేకపోయారు. అప్పలాచార్యులను అప్పటికప్పుడు సమాయత్తపరచి ప్రసంగించమనగా, వారు "కాళిదాసు కవితా వైభవం" అనే అంశం మీద ప్రసంగించి సభను రంజింపజేసి, ప్రేక్షకులను మైమరపించారు. రామాయణ కావ్యదీపికలోని ప్రతి కాండకు విలక్షణమైన వ్యాఖ్యానాలు అందించారు. బాహ్య ధర్మాన్ని, అంతర్గత తత్త్వాన్ని పాఠకులకు సులభతరంగా అందించారు. వ్యాస భాగవతానికి 'తత్వదీపిక' పేరున వ్యాఖ్యానం అందించారు. ముకుందమాల, ప్రవచన భూషణం, విభీషణ శరణాగతి, మాండూకోపనిషత్, తిరుప్పావై, గీత జ్యోతి, ఆదిత్య హృదయం, దాశరథీ శతకం, ఏడు కొండలు-ఏడుకాండలు లాంటివి రచించారు. వీటిలో కొన్ని ఆంగ్లంలోకి అనువదించబడ్డాయి. వీరు తెలుగులోకి అనువదించిన భర్తృహరి 'వాక్య పదాయం'ను తెలుగు అకాడమీ ప్రచురించింది. అప్పలాచార్యులు ఎన్నో పురస్కారాలు అందుకున్నారు. 1990లో పిన్నమనేని సీతాదేవి ఫౌండేషన్ పురస్కారం, 1992లో రాజ్యలక్ష్మి ఫౌండేషన్ పురస్కారం, 1994లో అంబికా లిటరరీ పురస్కారం, 1998లో జగద్గురు పీఠం పురస్కారం, 1999లో గోపాలోయనం పురస్కారం, 2000 లో తెలుగుతల్లి పురస్కారం మొదలైనవి అందుకున్నారు. 2002లో కేంద్రీయ సంస్కృత విద్యాపీఠం నుంచి "మహా మహోపాధ్యాయ" బిరుదును అందుకున్న భాష్యం అప్పలాచార్యులు 2003 జూన్ 7 వ తేదీన స్వర్గస్తులయ్యారు.

**దాసరి ఆళ్వారస్వామి**

# త్యాగ రాజా స్వామి



త్యాగరాజు వారు జీవితంలో ఎన్నడూ ఉద్యోగం చేయలేదు. ఒకరి దగ్గరకు వెళ్ళి చేయి చాపలేదు. తెల్లవారి లేస్తే సంధ్యావందనం చేసుకోవడం, కావేరీ నది ఒడ్డుకు వెళ్ళడం, అక్కడి నుంచి వచ్చి భాగవత, రామాయణాలు, భగవద్గీతలు చదువుకోవడం. మధ్యాహ్నమయిన తరువాత కీర్తనలు చేసుకుంటూ ఉంఛవృత్తి చేసుకోవడం. అంటే.. తన వద్ద ఇంట్లో ఎంత మంది శిష్యులు సంగీతం నేర్చుకోవడానికి వచ్చారో వారి ఉదర పోషణకు సరిపడా పదార్థాల్ని సేకరించడానికి ఎన్ని ఇళ్ళ ముందుకు వెళ్ళి చేయి చాపవలసి వస్తే అన్ని ఇళ్ళ వద్దకు వెళ్ళి కీర్తనలు చేయడం. పెట్టిన వారూ ఒకటే, పెట్టని వారూ ఒకటే. పదార్థాలు సరిపడా సమకూరాయని అనిపించగానే తిరిగి వచ్చి భార్య కమల (పెద్దభార్య పార్వతి శరీరం విడిచి పెట్టిన తరువాత తల్లి బలవంతం మీద ఆమె చెల్లెలు కమలను చేసుకున్నారు. వారికి ఒకే సంతానం.. సీతామహాలక్ష్మి) వాటిని వండి సిద్ధం చేసేది. దానిని త్యాగరాజు గారు రామచంద్రమూర్తికి నివేదించి తాను, తన కుటుంబం, శిష్యులు స్వీకరించేవారు.చెట్టును ఆశ్రయిస్తే గోత్ర నామాలు అడగకుండా నీడ ఎలా ఇస్తుందో అలా ఆయన పాదాలను ఆశ్రయించిన ప్రతి వారికీ సంగీత విద్యను నేర్పేవారు. అలా జీవించిన త్యాగరాజు కి ఏం లోటు.. ఎందరో మహా రాజులు ఎలాగయినా వారిని తమ సన్నిధానానికి తెచ్చుకోవడానికి విశ్వప్రయత్నాలు చేసారు. తంజావూరు మహారాజు అయితే మారు వేషాల్లో వచ్చి ఆయన కీర్తనలు విని ఆనందిస్తూండేవారు. ఒక రోజు ఆయన జోలెపట్టి వెడుతుంటే దానిలో బంగారు కాసులు వేసారు, ఏం చేస్తారో చూద్దామని. బంగారు కాసులు పడడం చేత ఈవేళ ఈ ఆహారం తినడానికి అయోగ్యమయిందని త్యాగరాజు దానిని మొత్తం తీసుకెళ్ళి చెత్తకుప్పలో వేసారు. "నిధి చాల సుఖమా, రాముని సన్నిధి చాలా సుఖమా..."అని కీర్తన చేసారు. ఈయన పక్కింట్లోనే అన్నగారు జపేశుడు ఉండేవారు. ఎంత సేపటికీ ఈ విగ్రహాలు పెట్టుకుని మహారాజులు బహుమతులు ఇచ్చినా పుచ్చుకోనంటున్నాడని కోపమొచ్చి ఆ విగ్రహాలు పోతే తప్ప తమ్ముడికి బంగారం మీద మమకారం కలగదని ఎవరూ చూడకుండా వాటిని తీసుకెళ్ళి కావేరీ నదిలో పారేసాడు. వాటి కోసం త్యాగయ్య రాత్రింబవళ్ళు పరితపించిపోయి... "నిన్ను ఎందని వెదకను హరీ..." అని కీర్తన చేసారు.తన ఇష్టదైవం కలలో కనపడి కావేరీ నది దగ్గరకు రమ్మనమని ఆదేశిస్తే అక్కడ నీటిలో తేలియాడుతూ వచ్చాయి విగ్రహాలు. వంద రెండొందల సంవత్సరాల క్రితం నాటివి ఈ జరిగిన సంఘటనలు. పరమేశ్వరుడు ఉన్నాడనడానికి ప్రత్యక్ష నిదర్శనాలు వీరి జీవితాలు. మనమయితే ఇంట్లో విగ్రహాన్ని పెట్టి పూజచేస్తే కేవలం విగ్రహంగానే చూస్తాం. దీపం వెలిగించేటప్పుడు పొరబాటున చెయ్యి తగిలి విగ్రహం కింద పడ్డా తిరిగి నిలబెట్టి పూజ చేసు కుని వచ్చేస్తాం. త్యాగరాజు వారు అలా కాదు. ఆ విగ్రహాలు కావేరీ నది మీద తేలుతూ వస్తే.."సుకుమార రఘు వీర రారా మా ఇంటికి అని ఆర్తితో కీర్తనను ఆలపిస్తూ తీసుకెళ్ళారు. త్యాగరాజు కుమార్తె వివాహం జరుగుతుంటే దక్షిణ భారతదేశం నుంచి ఒక స్నేహితుడు ఆయనకు రామచంద్రమూర్తి విగ్రహాలను తెచ్చి బహూకరించాడు.

**ఎస్. రమేష్ (సీనియర్ జర్నలిస్ట్)**

## జీవనప్రగతి సాధనే

# మెట్లోత్సవం అంతరార్థం

– అన్నమాచార్య ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ ఆకెళ్ల విభీషణ శర్మ

తిరుపతిలో ఘనంగా మెట్లోత్సవం : ఆకట్టుకున్న సంకీర్తనల గోష్టిగానం



**తిరుమల, ఏప్రిల్ 4 (ఆంధ్రపత్రిక) :** ధర్మమార్గంలో నడుస్తూ జీవితంలో ఒక్కో మెట్టు ఎక్కుతూ భగవంతుడిని చేరుకోవడమే మెట్లోత్సవం అంతరార్థమని అన్నమాచార్య ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ ఆకెళ్ల విభీషణ శర్మ చెప్పారు. శ్రీ తాళ్లపాక అన్నమయ్య 521వ వర్ధంతిని పురస్కరించుకుని టిటిడి అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో గురువారం ఉదయం అలిపిరి పాదాలమండపం వద్ద మెట్లోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ఆకెళ్ల విభీషణ శర్మ మాట్లాడుతూ, పూర్వం నుండి ఎందరో మహనీయులు మెట్ల మార్గంలో తిరుమలకు నడిచివెళ్లి స్వామివారి కృపకు పాత్రులయ్యారని, ఇలాంటి మెట్లోత్సవంలో పాల్గొనడం ఎంతో పుణ్యఫలమన్నారు. ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుంచి విచ్చేసిన దాదాపు 2000 మందికి పైగా భజన మండళ్ల సభ్యులు, ప్రముఖ సంగీత కళాకారులు భజనలు చేసుకుంటూ సప్తగిరులను అధిరోహించి స్వామివారిని దర్శించుకుంటారని చెప్పారు. ఏప్రిల్



5వ తేదీన శుక్రవారం సాయంత్రం తిరుమలలోని నారాయణగిరి ఉద్యానవనంలో సప్తగిరి సంకీర్తనల గోష్టిగానం ఉంటుందని వివరించారు.

**ఆకట్టుకున్న సంకీర్తనల గోష్టిగానం :**

ముందుగా ఆలిపిరి పాదాల మండపం వద్ద అన్నమాచార్య వంశీయులు మెట్లపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు సప్తగిరి సంకీర్తనల గోష్టిగానం చేపట్టారు. ఇందులో 'బ్రహ్మ కడిగిన పాదము...., భావములోన బాహ్యమునందును..., ఎంతమాత్రమున ఎవ్వరు దలచిన అంతమాత్రమే నీవు..., పొడగంటిమయ్య నిన్ను పురుషోత్తమా..., కొండలలో నెలకొన్న కోనేటిరాయుడు వాడు....." కీర్తనలున్నాయి. భక్తులు పరవశించి గోష్టిగానంలో పాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ గోవిందరాజ స్వామి ఆలయ డెప్యూటీ ఇఓ శాంతి, అన్నమాచార్య వంశీయులు తాళ్లపాక హరినా రాయణాచార్యులు, ఇతర అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు పాల్గొన్నారు.

# పెన్షన్‌ల పంపిణీనీ పరిశీలించిన టీడీపి నాయకులు



**గూడూరు, ఏప్రిల్ 4 (ఆంధ్రపత్రిక) :** నడవలేక బెడ్ పై ఉన్న ప్రతి ఒక్క వృద్ధుడు పెన్షన్ దారులకు సచివాలయం సిబ్బంది నేరుగా వారి ఇంటికి వెళ్లి పెన్షన్ డబ్బులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసి ఉంది అయితే ఆ ఆదేశాలను క్షేత్రస్థాయిలోని సచివాలయం సిబ్బంది సక్రమంగా అమలు చేయడం లేదని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్ తెలిపారు .

గూడూరు పట్టణ పరిధిలోని పలు వార్డు సచివాలయాలను టిడిపి నాయకులు సందర్శించి అక్కడ పెన్షన్ దారులకు పింఛన్ పంపిణీ విధానాన్ని పరిశీలించారు . ఈ సందర్భంగా పట్టణంలోని టిడిపి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్ మాట్లాడుతూ హైకోర్టు ఉత్తర్వులు ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు పెన్షన్ పంపిణీ, సంక్షేమ పథకాల పంపిణీలలో వాలంటీర్లు పాల్గొనకూడదని పేర్కొని ఉండడంతో సచివాలయ వ్యవస్థ లోని సిబ్బంది ద్వారా పెన్షన్ దారులకు పెన్షన్లు పంపిణీ చేయాల్సి ఉందన్నారు. అయితే క్షేత్రస్థాయిలో సచివాలయ సిబ్బంది పనితీరును పరిశీలించేందుకు తాము పట్టణంలోని పలు సచివాలయాలను సందర్శించడం జరిగిందని తెలిపారు . సచివాలయ సిబ్బంది ఉద్దేశపూర్వకంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను సక్రమంగా అమలు చేయకుండా పెన్షన్ల పంపిణీ విధానాన్ని తెలుగుదేశం పార్టీ నిలిపివేసింది అనే నెపాన్ని వైసిపి నాయకులు వేసేందుకు పరోక్షంగా సహకరిస్తున్నారని విమర్శించారు . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఇశ్రాయిల్ కుమార్, రహీం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు .

# జన సైనికులపై పెట్టిన తప్పుడు కేసులను ఎత్తి వేయాలి

– కృష్ణ, పెన్నా మహిళ రీజనల్ కోఆర్డినేటర్ నాగరత్నం యాదవ్



**గూడూరు, ఏప్రిల్ 4 (ఆంధ్రపత్రిక) :** తెల్లరాయి అక్రమాలపై ప్రశ్నించిన జనసేన నాయకులపై గూడూరు రెండో పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం దారుణమని కృష్ణ ,పెన్నా మహిళ రీజనల్ కోఆర్డినేటర్ నాగరత్నం యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి నాయకులు పెట్టిన అక్రమ కేసును ఎటువంటి వివరణ జరపకుండా మహిళపై కంప్లైంట్ రిజిస్టర్ చేయడం దారుణమని తెలిపారు. ఎలక్షన్ నోటిఫికేషన్ అమల్లో ఉండగా వైఎస్ఆర్సిపి పార్టీకి రెండో పట్టణ సిఐ ఏకపక్షంగా కేసు బనాయించడం సరికాదని తెలిపారు.జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీలను ఎదుర్కోలేక తప్పుడు కేసులు పెడుతున్నారని ఆ కేసులను వెంటనే ఎత్తివేయాలని జన సైనికులకు జనసేన పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కనీసం మహిళ అని కూడా చూడకుండా ఎటువంటి సమాచారం ఇవ్వకుండా స్టేషన్కు పిలిపిచ్చి అర్ధరాత్రి అయినా కూడా ఇంటికి పంపకుండా తన ఫోన్ లాక్కొని ఇవ్వకపోవడం దారుణం అన్నారు. ఈ కేసు జనసేన పార్టీ లీగల్ సెల్ వారి సహకారంతో ఎలక్షన్ కమిషన్ కు కంప్లైంట్ చేయబోతున్నట్లు తెలిపారు. ఈ విషయంపై వారు న్యాయపోరాటం చేయబోతున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ వీర మహిళలు కొండాపురం కస్తూరి , ప్రసన్న , నందిని , మరియు జనసైనికులు పాల్గొన్నారు.

శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో ....

# ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



**తిరుమల, ఏప్రిల్ 4 (ఆంధ్రపత్రిక) :** తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో ఏప్రిల్ 9వ తేదీ ఉగాది ఆస్థానం పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనంను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, సహస్రనామార్చన నిర్వహించారు. తరువాత శ్రీ గోవిందరాజస్వామివారి సన్నిధి, శ్రీ పార్థసారథి స్వామివారి సన్నిధి, శ్రీ ఆండాల్ అమ్మవారు, శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి, శ్రీ పుండరికవల్లీ ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులను సర్వదర్శనానికి అనుమతించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఇఓ శాంతి, ఏఈఓ మునిక్రిష్ణా రెడ్డి, సూపరింటెండెంట్ మోహన్‌రావు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ధనంజయ, అర్చక బృందం పాల్గొన్నారు.

# వైసిపి నుండి టీడీపిలో చేరిక



**గూడూరు, ఏప్రిల్ 4 (ఆంధ్రపత్రిక) :** గూడూరు రూరల్ మండలంలోని పగడాలపల్లి గ్రామం నుండి నంబూరు శ్రీహరి నాయుడు ఆధ్వర్యంలో వైసీపీ కి చెందిన 30 కుటుంబాలు టీడీపి లో చేరారు. స్థానిక నాయకులు ఆధ్వర్యంలో కలిచేటి కృష్ణా రెడ్డి,వార్డు మెంబర్ వెంకటరత్నమ్మ,బొడుగు శ్రీనివాసులు,మద్దాలి వెంకటేశ్వర్లు , తదితరులను మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రభివృద్ధి టీడీపి తోనే సాధ్యమని పేర్కొన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొండూరు వెంకటేశ్వర్లు రాజు,నంబూరు వెంకటేశ్వర్లు నాయుడు,పుట్టి వెంకటేశ్వర్లు నాయు డు, జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, బొమ్మిరెడ్డి పెంచల్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు

ఎస్వీ గో సంరక్షణ ట్రస్టుకు

# రూ.10 లక్షలు విరాళం



**తిరుమల, ఏప్రిల్ 4 (ఆంధ్రపత్రిక) :** భువనేశ్వర్‌కుకు చెందిన బల్భద్ర డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ గురువారం ఎస్వీ గో సంరక్షణ ట్రస్టుకు రూ. 10 లక్షలు విరాళం అందించింది. ఈ సంస్థ తరఫున ప్రతినిధి రాఘవేంద్ర ఈ మేరకు విరాళం డిడిని తిరుపతిలోని పరిపాలన భవనంలో టీటీడీ ఇఓ ఎవి.ధర్మారెడ్డికి అందించి భక్తిని చాటుకున్నారు.

# లారీ ఢీ కొని వ్యక్తి దుర్మరణం



**గూడూరు, ఏప్రిల్ 4 (ఆంధ్రపత్రిక) :** కలకత్తా– చెన్నై జాతీయ రహదారి పై గూడూరు పట్టణ పరిధిలోని పోటుపాలెం కూడలి వద్ద లారీ ఢీకొని పోటు పాలెం గ్రామానికి చెందిన 30 సంవత్సరాల వయసు కలిగిన ఏడుకొండలు అనే యువకుడు దుర్మరణం చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. గూడూరు రూరల్ ఎస్సై మనోజ్ కుమార్ వివరాల మేరకు పోటు పాలానికి చెందిన తిరునమల్లి ఏడుకొండలు (30) పోటుపాలెం గ్రామం నుండి కాలినడకన గూడూరు కు వస్తున్న క్రమంలో కలకత్తా చెన్నై జాతీయ రహదారి పై గూడూరు పట్టణ పరిధిలోని పోటుపాలెం కూడలి వద్ద జాతీయ రహదారి దాటుతుండగా నెల్లూరు నుండి చెన్నై వైపు వెళుతున్న లారీ ఢీకొనడంతో ఏడుకొండలు తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు . మృతునికి భార్య ఒక కుమారుడు ఉన్నాడు . ఈమెరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## శ్రీ కల్యాణ వెంకన్న పుష్పయాగ మహోత్సవం

# సప్తవర్ణశోభితం



**తిరుమల, ఏప్రిల్ 4 (ఆంధ్రపత్రిక) :** శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో గురువారం పుష్పయాగ మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా గురువారం ఉదయం 7 నుండి 10 గంటల వరకు యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 10 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంలతో అభిషేకం చేశారు. మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు పుష్పయాగం కన్నులపండుగగా నిర్వహించారు. 12 రకాల పుష్పాలు, 6 రకాల ఆకులతో స్వామివారికి పుష్పయాగాన్ని నిర్వహించారు. చామంతి, రోజాలు, గన్నేరు, సంపంగి, మల్లెలు, రుక్షి, కనకాంబరాలు, తామర, కలువ, మొగలిరేకులు, మాను సంపంగి పుష్పాలు, తులసి, దవనం, మరవం, బిల్వం, పన్నీరాకు వంటి ఆకులను ఉపయోగించారు. పుష్పయాగానికి 3 టన్నుల పుష్పాలను దాతలు విరాళంగా అందించారు. తమిళనాడు, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుండి పుష్పాలు విరాళంగా అందాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఇఓ వరలక్ష్మి, గార్డెన్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు, గార్డెన్ మేనేజర్ జనార్ధన్ రెడ్డి, ఏఈఓ గోపినాథ్, సూపరింటెండెంట్లు చెంగల్రాయులు, వెంకటస్వామి, ఆలయ అర్చకులు బాలాజి రంగాచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు అన్నివిధాల సహాయ సహకారాలు అందిస్తాం

– శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుబుధేంద్ర తీర్థులు



**మంత్రాలయం ఎప్రిల్ 4 (ఆంధ్రపత్రిక) ;** జర్నలిస్టులకు శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం ఆధ్వర్యంలో అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుబుధేంద్ర తీర్థులు స్వామి అన్నారు. గురువారం ఏపీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ పిలుపు మేరకు మంత్రాలయం ఏపీయూడబ్ల్యూజే తాలూకా కమిటీ, మండల కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఏపీయూడబ్ల్యూజే టోపీ లను శ్రీ మఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ వేసవికాలంలో జర్నలిస్టులు వార్తలు కవరేజ్‌కు వెళుతుంటారని వారిని దృష్టిలో ఉంచుకుని ఈ టోపీలను మఠం తరపున ముద్రించి ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మంత్రాలయం నియోజకవర్గం లోని కౌతాళం, కోసిగి, మంత్రాలయం, పెద్ద కడుబూరు మండలాలకు చెందిన 120 మంది జర్నలిస్టులకు టోపిలను పీఠాధిపతులు అందజేశారు.అనంతరం జర్నలిస్టుల కు పీఠాధిపతులు ఫల మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు చాంద్ బాషా మంత్రాలయం ఏపీడబ్ల్యూజే తాలూకా అధ్యక్షులు జయరాజు, ప్రధాన కార్యదర్శి ఉసేని, కోశాధికారి సాబువలి, సీనియర్ పాత్రికేయులు మాధవ్ ,మండల గౌరవ అధ్యక్షులు రానోజి రావు, అధ్యక్షులు భీమ రాయ ఉపాధ్యక్షులు నాగరాజు కోశాధికారి రఫీ , ప్రధాన కార్యదర్శి వెంకటరాజ్, సీనియర్ పాత్రికేయులు గోవిందు, ఎనుముల ఈరన్న, రామస్వామి , శ్రీ ధర్ , కంతం నరసింహ, బాబురావు, వీరేష్, తిమ్మారెడ్డి, సతీష్, శివ, కోసిగి , కౌతాళం , పెద్దకడబూరు మండలాల నుంచి జర్నలిస్టుల నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన

# మంత్రాలయం వైసీపీ ఎమ్మెల్యే

బాల నాగిరెడ్డి



**మంత్రాలయం :పెద్దకడబూరు ఎప్రిల్ 4 (ఆంధ్రపత్రిక) :** మంత్రాలయం నియోజకవర్గ పరిధిలోని పెద్దకడబూరు మండలం తారాపురం గ్రామంలో గిద్దాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు.అనంతరం తారపురం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ జగన్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను చెపుతూ మరొక్కసారి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి పట్టం కట్టాలని ఆయన కోరారు.నాలుగవ సారి నేను ఎమ్మెల్యేగా వైసిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని భారీ మెజార్టీ ఇవ్వాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో యువ నాయకులు ప్రదీప్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పురుషోత్తం రెడ్డి. మండల నాయకులు రాం మోహన్ రెడ్డి వైసిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# టిడిపి నాయకులు వైస్సార్సీపీలోకి చేరికలు



**ఎమ్మిగనూరు. ఏఫ్రిల్ 4 (ఆంధ్రపత్రిక) ;** పట్టణంలో 23 వార్డు తెలుగు దేశం పార్టీ నాయకులు ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టిన పథకాలకు ఆకార్షితులై గురువారం స్థానిక వైస్సార్సీపీ కార్యాలయం నందుమున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్. 23 వార్డు కౌన్సిలర్ చంద్రమోహన్ రెడ్డి. తరుణ్ రెడ్డి ఆధ్వర్యంలో వార్డు కు సంబంధించిన సుమారుగా 150 మంది తెలుగు దేశం పార్టీ నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక నేతృత్వంలో వైస్సార్సీపీలోకి చేరికలు జరిగాయి. స్థానిక వైస్సార్సీపీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ వీడి వైస్సార్సీపీలోకి చేరిన నాయకులు జె.ఎల్.ప్రసాద్ తో పాటు శివ, యోగి, ఉపేంద్ర, హుస్సేని,సుంకన్న, మహేష్, మధు,చిన్న సుంకన్న. మహేశ్వరి,మహాదేవి,జమ్మక్క,వీరందరికీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక. బుట్టా ప్రతూల్ సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైస్సార్సీపీ గెలుపు కోసం శ్రీ కృష్ణుని లీలలుతో అర్జునుడు కురుక్షేత్ర యుద్ధంలో కౌరవులపై దండ యాత్ర చేసేందుకు మీరంతా సిద్ధంగా అర్జునునిపక్షాన నిలబడలన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వర్ రెడ్డి,భాస్కర్,రాజశేఖర్ రెడ్డి,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వాలంటీర్ వ్యవస్థకు మేము వ్యతిరేకం కాదు

## -సేవాభావంతో పని చేసే వారిని మేము కొనసాగిస్తాం... తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు డిఈ రమేష్...



హిందూపురం, ఏప్రిల్ 4 ( ఆంధ్రపత్రిక ): వాలంటీర్లకు తెలుగుదేశం పార్టీ వ్యతిరేకంగా ఉన్నది అవాస్తవమని.. వైసీపీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని టీడీపీ పట్టణ అధ్యక్షులు డిఈ రమేష్ అన్నారు. గురువారం స్థానిక టీడీపీ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని.. అలాంటి పాలన పోయి అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి కావాలన్నారు. ప్రస్తుతం పింఛన్ల పంపిణీ విషయంలో టీడీపీపై వైసీపీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని దీనిని ఎవరూ నమ్మవద్దని అయన సూచించారు. పేదలు, వృద్ధులు, వికలాంగుల పింఛన్లతో జగన్ రెడ్డి కొత్త డ్రామా ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాలంటీర్ వ్యవస్థకు తెలుగుదేశం పార్టీ వ్యతిరేకం కాదని.. రాజకీయాలు చేసే వాలంటీర్లకు మాత్రమే తాము వ్యతిరేకమన్నారు. ప్రభుత్వ ఉద్యోగులే పింఛన్లు పంపిణీ చేయాలని, పూర్తిస్థాయి ఉద్యోగులు కాని వాలంటీర్లు కాదని ఎన్నికల సంఘం స్పష్టం చేసిందని ఇందులో టీడీపీ ప్రమేయం ఏముందని ప్రశ్నించారు. పెన్షనర్లకు సకాలంలో సొమ్ము చెల్లించక జగన్ నాటకాలు వల్లించారని, కూటమిపై, బాబుపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో లక్షకు పైగా వున్న సచివాలయ ఉద్యోగుల తో రెండు రోజుల్లో ఇంటింటికీ పెన్షన్లు అందించవచ్చు కానీ అలా చేయక వారి నుండి సానుభూతి ఆశిస్తూ పెన్షనర్లకు ఇబ్బంది పెట్టారన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే రూ. 4వేల రూపాయల పెన్షన్ తో పాటు మెరుగైన సేవలను పెన్షనర్లకు అందిస్తామన్నారు.

## ఘనంగా ప్రముఖ వ్యాపారవేత్త కోరాడ రామారావు జన్మదిన వేడుకలు



**విజయవాడ పశ్చిమ, ఏప్రిల్ 4, (ఆంధ్రపత్రిక):** ప్రముఖ వ్యాపారవేత్త కోరాడ రామారావు 80వ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయనను శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానం చైర్మన్ వంజరపు సూర్యారావు ,రాజ్యలక్ష్మి దంపతులు ఘనంగా సత్కరించారు. శాలువా కప్పి మెమొంటోను అందజేశారు. ఈ సందర్భంగా వంజరపు సూర్యారావు మాట్లాడుతూ ఎంతో క్రమశిక్షణతో నిబద్ధత గల జీవనంతో కోరాడ రామారావు వ్యాపార రంగంలో లెజెండ్ గా ఎదిగారని కొనియాడారు. ఆయన మార్గ దర్శకత్వంలో అనేకమంది వ్యాపారులు ఆయా రంగాల్లో రాణించడం జరుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా కోరాడ రామారావు చిన్నమ్మ దంపతుల నుంచి సూర్యారావు దంపతులు ఆశీర్వాదాలు తీసుకున్నారు. అలాగే ప్రముఖ పారిశ్రామికవేత్త బాయన వెంకట్రావు తదితరులు కోరాడ రామారావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## శానిటరీ కార్యాలయానికి కూలింగ్ ఫ్రీజర్ వితరణ



**విజయవాడ పశ్చిమ, ఏప్రిల్ 4, (ఆంధ్రపత్రిక):** వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి మంచినీటి కూలింగ్ ఫ్రీజర్ ఎంతగానో ఉపయోగపడుతుందని కళ్ళే లలిత చారిటబుల్ ట్రస్ట్ అధినేత కళ్ళే నాగేశ్వరరారావు అన్నారు. అజిత్ సింగ్ నగర్ స్వర్గీయ కళ్ళే లలిత వీధి వద్ద గురువారం డివిజన్ శానిటరీ కార్యాలయానికి కళ్ళే నాగేశ్వరరావు కూలింగ్ ఫ్రీజర్ వితరణ చేశారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ చెత్త సేకరణ చేస్తున్న శానిటరీ సిబ్బంది సేవలు ఎనలేనివని కళ్ళే నాగేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ పి.రామకృష్ణ,ముప్పూరి హరీష్,సైకం సాయిబాబా,బలుసుపాటీమహేష్ , చల్లగాలి అనీల్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నేతలు వెంకన్న, మీరా ఆశీస్సులు తీసుకున్న ముదిగొండ శివ



**విజయవాడ పశ్చిమ, ఏప్రిల్ 4, (ఆంధ్రపత్రిక) :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బుద్దా వెంకన్న ,నాగుల్ మీరా లను గురువారం మర్యాదపూర్వకంగా కలిసిన రజక సాధికారిక సమితి ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ ముదిగొండ శివ వారి ఆశీస్సులు తీసుకున్నారు.బుద్ధ వెంకన్న గారి కార్యాలయంలో ముదిగొండ శివ వారి సంఘ సభ్యులతో పాటు బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వల్లూరి మధుసూదన్ రావు అధ్యక్షతన, మాజీ కార్పొరేటర్ పత్తి నాగేశ్వరరావు , 42వ డివిజన్ అధ్యక్షులు శివాజీ ముదిరాజ్‌లతో కలసి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బుద్దా వెంకన్న మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గం యువ నాయకుడు బిసి నాయకుడు ముదిగొండ శివ తన కుటుంబ సభ్యుడిని అన్నారు. నాగుల్ మీరా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో అందులో బీసీలకు కీలక స్థానం ఎప్పుడూ ఉంటుందని, రజక జాతిలో పుట్టిన యువ నాయకుడు ముదిగొండ శివని ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ గా నియమించడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం రజక కన్వీనర్ నాంపల్లి కోటేశ్వరరావు, కంభంపాటి గాంధీ, రజక సంఘం సీనియర్ నాయకులు సురభి బాలు, రేగళ్ళలక్ష్మణ, వేమవరపు దుర్గా మల్లేశ్వరరావు, ఉద్దగిరి కరుణాకర్, బెజవాడ శివ, ముత్యాల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్లకు ఇంటివద్దనే పింఛన్లు పంపిణీచేయాలి

### టిడిపి 48వ డివిజన్ అధ్యక్షులు పేరాబత్తుల రమణ




**విజయవాడ పశ్చిమ, ఏప్రిల్ 4, (ఆంధ్రపత్రిక):** సామాజిక పింఛన్లు అయిన వృద్ధాప్య, వితంతు, వికలాంగ తదితర పింఛన్లు లబ్ధిదారుల ఇళ్ల వద్దనే అధికారులు పంపిణీ చేయా లని తెలుగుదేశం 48వ డివిజన్ అధ్యక్షులు పేరాబత్తుల రమ ణ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లా డుతూ వైసీపీ ప్రభుత్వం వృద్ధులు తదితర పింఛనుదారులపై కక్షగట్టి వారిని పెన్షన్ల కోసం సచివాలయాల వద్దకు రమ్మన డం దారుణమని విమర్శించారు. రాష్ట్రంలోని గ్రామ, వార్డు సచివా లయంలలో దాదాపు ఒకలక్ష 26వేల మంది ఉద్యోగు లు ఉన్నారని వీరి చేత పెన్షన్లను లబ్ధిదారుల ఇళ్ల వద్దనే అం దించడం సులభమేనని తెలుగుదేశం గట్టిగా చెబుతోందని అన్నారు. తెలుగుదేశం మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న, తెలుగు దేశం నాయకులు నాగుల్ మీరా నాయకత్వంలో తాము ప్రజ ల్లో పింఛన్లపై వైకాపా ప్రభుత్వం ఆడుతున్న నాటకాన్ని బయటపెడతామని హెచ్చరించారు. ఇకనైనా పింఛన్ల కోసం వృద్ధులను, వికలాంగులను, వితంతువులను మండుటెండల్లో సచివాలయాల వద్ద నిల బెట్టే దారుణాలకు పాల్పడటాన్ని వైసిపి ప్రభుత్వం విడనాడాలని పేరాబత్తుల రమణ డిమాండ్ చేశారు.

## బంటుమిల్లి పోలీస్ స్టేషన్ పరిధిలలో కేంద్ర బలగాలతో పోలీసుల ఫ్లాగ్ మార్చ్




**బంటుమిల్లి , ఏప్రిల్ 4, (ఆంధ్రపత్రిక):** ప్రశాంత ఎన్నికలే లక్ష్యంగా మరియు ప్రజల్లో ధైర్యం నింపేం దుకే మరియు శాంతి భద్రతలకు విఘాథం కలగకుండా ప్రశాంత వాతావర ణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కేంద్ర సాయుధ బలగాలతో కలిసి పోలీసుల కవాతు గురువారం నాడు జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి ఆదేశాల మేరకు జరగబోవు సార్వత్రిక ఎన్నికలు-2024 దృష్టిలో ఉంచుకొని మచిలీ పట్నం డి.ఎస్.పి పర్యవేక్షణ లో పెడన సీఐ, కె. నాగేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో, మచిలీపట్నం సబ్ డివిజన్ పరిధిలోని బంటుమీల్లి పోలీస్ స్టేషన్ ఎస్.ఐ జి.వాసు చిన తుమ్మిడి, పెదతుమ్మిడి, అర్జవానిగుడెం, బండ్లగుడేం గ్రామాలలో కేంద్ర సాయుధ బలగాలతో కలిసి పోలీస్ అధికారులు సంచరిస్తూ, గ్రామ ప్రజలకు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ, వారిలో ధైర్యాన్ని నింపే విధంగా ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడానికి ప్రధాన కారణం, ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా, ఎటువంటి అక్రమాలుకు తావులేకుండా వినియోగించుకునేలా ధైర్యాన్ని నింపేందుకే. కనుక ప్రజలందరూ ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా వారి యొక్క ఓటు హక్కును వినియోగించుకోవాలని, దానికి పోలీసుల సహకారం ఎల్లవేళలా ఉంటుందని పోలీసు అధికారులు భరోసా కల్పిస్తున్నారు.

## మద్దికేర రోడ్డు ప్రమాదంలో మరో ఇద్దరు మృతి

**పత్తికొండ ఏప్రిల్ 4, (ఆంధ్రపత్రిక):** నియోజకవర్గం పరిధిలోని మద్దికేర గ్రామం వద్ద వ్యవసాయ కూలీలను తీసుకువస్తున్న ఏసి ఆటో టైరు పేలడంతో వాహనం అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని డి కొట్టిన సంఘటనలో మృతులు సంఖ్య నలుగురికి పెరిగింది.

ప్రమాదం జరిగిన రోజు అక్కడికక్కడే ఇద్దరు ఆదిలక్ష్మి, సంజమ్మ లు మృతి చెందారు. గురువారం కర్నూల్ లో చికిత్స పొందుతున్న మరో ఇద్దరు సావిత్రి( 65) లక్ష్మీదేవి( 38)మృతి చెందారని పోలీసులు తెలిపారు. వీరితోపాటు కర్నూల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మరో నలుగురు పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు .

## డోన్ లో గంజాయి పట్టివేత



**డోన్ ,ఏప్రిల్ 4 ( ఆంధ్రపత్రిక ):** డోన్ పట్టణంలోని శ్రీరామ నగర్ కు చెందిన నాయకల్లు భరత్ చంద్ర బోయ ఉదయ్ లను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 1100 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకు న్నట్లు పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ తెలియజేశారు. కర్నూలు జిల్లా పత్తికొం డలో ఓ వ్యక్తి నుంచి గంజాయి తీసుకుని వచ్చి పట్టణంలో విక్రయి స్తున్నట్లు తమకు సమాచారం అందడంతో దాడి చేసి పట్టుకున్నట్లు సిఐ ప్రవీణ్ కుమార్ వివరించారు. గంజాయి పట్ల యువకులు ఆకర్షి తు లై దుర్వ్యసనాలకు పాల్పడుతున్నారని పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా వహించాలని సీఐ ప్రవీణ్ కుమార్ కోరారు. ఈ సమావేశ ంలో పట్టణ ఎస్ఐ శరత్ చంద్ర కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ప్రజలకు ప్రాణ సంకటంగా, మారినా ఆర్టీవోల నిర్లక్ష్యం.



**పత్తికొండ,ఏప్రిల్ 4,(ఆంధ్రపత్రిక.):** వాణిజ్య సరుకులు రవాణా చేసే వాహనాలలో ప్రజల ను తరలించడంతో ప్రమాదా లు జరిగి న పుడు పలువురు ప్రాణాలను కోల్పోవాల్సిన పరి స్థితులు ఏర్పడుతున్నాయి. సరుకులు రవాణా చేసే వాహనాల్లో ప్రజలను తరలి ంచకుండా, తనిఖీలు చేసి నివారించాల్సిన ఆర్టీవో ,పో లీస్ యంత్రాంగం నిమ్మక నీరు ఎత్తిన ట్లు వ్యవహరించడం , ప్రజలకు ప్రాణ సంఘటనగా మారిందని ప్రజలు తీవ్రస్థాయిలో అధికారుల తీరుపై మండిపడు తున్నారు. ఇటీవల మద్దికేర వద్ద జరిగిన సంఘటనలో టైరు పగిలి విద్యుత్ స్తంభానికి ఢీకొట్టగా అదే వాహనంలో ప్రయాణిస్తున్న దాదాపు 29 మందికి తీవ్ర గాయాల య్యాయి. ఇద్దురు అక్కడి కక్కడే మృతిచెందగా మరో ఇద్దరో కర్నూలు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు.అదే రోజు చిప్పగిరి . వద్ద అదుపు తప్పి ఆటో బోల్తా పడిన సంఘటనలో మరో ముగ్గురు మహిళా వ్యవసాయ కూలీలు మృతి చెందారు .ఈ అధికారుల నిర్లక్ష్య వైఖరి వల్ల ప్రమాదంలో జరిగినప్పుడు పలువు రు మృతి చెందటంతో, మృతుల కుటుంబాలు బజారున పడుతు న్నాయి. కొందరు కాళ్లు చేతులు విరగొట్టుకొని అంగవైకల్యంతో జీవితమంతా ,అనాధలుగా బతకాల్సిన పరిస్థితిలు ఏర్పడుతు న్నాయని ప్రజల ఆవేదన వెలిబుచ్చారు. పోలీసు ,మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, ఆర్టీవోలు ,తమ విధు లను సక్రమంగా నిర్వహిస్తే ఇలాంటి ప్రమాదా లు జరిగినప్పుడు ప్రా ణ నష్టం జరిగే అవకా శాలు లేవని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా ఆర్టీవో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు పోలీస్ యంత్రాంగము తనిఖీ లు విస్తృతంగా నిర్వహించి సరుకులు రవాణా చేసే వాహనాలలో ప్రజలను తరలించకుండా చర్యలుగా తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.

## పింఛన్లపై క్షుద్ర రాజకీయం వద్దు

### టిడిపి, బిజెపి నాయకులకు ఆకుల శ్రీనివాస్ హెచ్చరిక



**విజయవాడ పశ్చిమ, ఏప్రిల్ 4, (ఆంధ్రపత్రిక) :** సామాజిక పింఛన్ల పై టిడిపి. బిజెపి నాయకులు క్షుద్ర రాజకీయాలు చేయడం మాను కోవాలని వైసీపీ రాష్ట్ర నాయకులు ఆకుల శ్రీనివాసకుమార్ గురువారం ఒక ప్రకటనలో హెచ్చరిం చారు. మీకు కక్ష ఉంటే మా మీద, మా నాయకుల మీద తీర్చుకోండి గాని ప్రభుత్వ పథకాలు పొందుతున్న పేదల మీద కాదని పేర్కొన్నారు. కేంద్రంలో మీ భాగస్వామ్య బిజెపి అధికారంలో ఉందని నిమ్మగడ్డ రమేష్ బాబుతో కేంద్ర ఎన్నికల కమిషన్ ద్వారా వాలంటరీల ద్వారా పింఛన్లు ఇవ్వ కుండా అడ్డుకోవడం వల్ల సచివాలయం దగ్గర పించ న్లు కోసం వెళ్ళే వృద్ధులు, వికలాంగులు వితంతువులు వికలాంగులు అష్టకష్టా లు పడుతూ పిట్టల్లా రాలిపోతున్నా చంద్రబాబు మనస్సు కరగకపో వడం దారుణమని విమర్శించారు.ఇప్పటికైనా చంద్రబాబు అండ్‌కో తమ స్వార్థ రాజకీయాలను పక్కకబెట్టాలని ఆకుల శ్రీనివాస్ హితవుపలికారు.

## ప్రజా దీవెన కార్యక్రమంలో పర్యటిస్తున్న ఉప్పాల రాము



**గూడూరు,ఏప్రిల్ 4, (ఆంధ్రపత్రిక) :** గూడూరు మండలం మల్ల వోలు గ్రామం ఎన్నికల ప్రచారం లో భాగంగా ప్రజా దీవెన కార్యక్ర మంలో పాల్గొని గడపగడపను సందర్శిస్తున్న పెడన నియోజకవర్గ శాసన సభ అభ్యర్థి ఉప్పాల రాము ప్రజా దీవెన కార్యక్రమం నిర్వ హిస్తూ ప్రతి గడప గడపకూ వెళ్లి కరపత్రం పంపిణీ చేస్తూ ప్రతి ఒక్కరిని మర్యాదపూర్వకంగా కలిసి మీ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి పెడన నియోజకవర్గ శాసనసభ్యుడిగా నన్ను మరియు మచిలీపట్నం పార్లమెంట్ సభ్యునిగా సింహాద్రి చంద్రశేఖర్ ని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పెడన నియోజకవర్గ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైస్సార్సీపీతోనే సంక్షేమం,అభివృద్ధి సాధ్యం....

### వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక



**హిందూపురం, ఏప్రిల్ 4 ( ఆంధ్రపత్రిక ):** రాష్ట్రంలో వైస్సార్సీపీతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక వేణు అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా లేపాక్షి మండలంలోని కల్లూరు, బైరాపురం, మల్లిరెడ్డి పల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక వేణు, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘని తదితరులు పాల్గొని ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామాలోని ప్రతి ఇంటికి వెళ్లి వైస్సార్సీపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు.గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా లేపాక్షి మండలంలోని కల్లూరు, బైరాపురం, మల్లిరెడ్డిపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక వేణు, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘని తదితరులు పాల్గొని ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామాలోని ప్రతి ఇంటికి వెళ్లి వైస్సార్సీపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక మాట్లాడుతూ 40 ఏళ్ళ నుంచి టిడిపి పార్టీ అధికారంలో ఉందని అభివృద్ధి ఏమి జరగలేదన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా బాలకృష్ణ గెలిచి హైదరాబాదులో ఉంటున్నారన్నారు.ఎప్పుడు అందుబాటులోనే ఉండరని నేను ఇక్కడ లోకల్ వ్యక్తి, మీకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా ఎల్లప్పుడూ మీకు హిందూపురంలోనే అందుబాటులో ఉంటానన్నారు.

జగనన్న చేసిన అభివృద్ధి, సంక్షేమమే హిందూపురంలో ఎమ్మెల్యే గెలిపిస్తుందన్నారు. పేద ప్రజలకు మేలు చేసే జగనన్న ప్రభుత్వం మళ్ళీ వస్తేనే అభివృద్ధి సంక్షేమలు కొనసాగుతాయన్నారు. ప్రతి ఒక్కరి సంక్షేమం జగనన్నలక్ష్యం పేద వర్గాలు బాగుపడాలని లక్ష్యంతో అనేక సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగనన్నదన్నారు.

పిల్లల చదువు కోసం అమ్మ ఒడి పథకం, రైతుల కోసం వైయస్సార్ రైతు భరోసా పథకం, వృద్ధులు, వికలాంగులకు 1వ తారీకున సూర్యుడు ఉదయించక ముందే ఇంటి వద్దకే వాలంటీర్ల ద్వారా 3000 రూపాయల పెన్షన్, మహిళల కోసం వైయస్సార్ చేయూత,ఈ బీసీ నేస్తం, వైయస్సార్ ఆసరా పథకాలు అందిస్తున్నారన్నారు.

ఇంకా చెప్పుకొని పోతే ఇలాంటి పథకాలు ఎన్నో చెప్పినవి మాట తప్పకుండా 99% పథకాలు మా కోసం జగనన్న ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణస్వామి, జడ్పిటిసి బాణాల శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ లీలావతి, స్థానిక సర్పంచ్ వసుంధర, ప్రభాకర్, సర్పంచులు ఆదినారాయణ, మంజునాథ్, ఎంపీటీసీలు చలపతి, ప్రభాకర్,అశ్వత్తప్ప, నాయకులు హనుమంతరాయప్ప, వైస్ సర్పంచ్ సోము, రవీంద్రారెడ్డి, క్రిష్టప్ప, లోకేష్ నాయన పల్లి తిప్పన్న, ఎక్స్ సర్పంచ్ గంగప్ప,తదితర సర్పంచులు, ఎంపీటీసీలు,జెసిఎస్ కన్వీనర్లు, వార్డు మెంబర్లు,కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిలు, కో ఆప్షన్ మెంబర్స్, సింగిల్ విండో అధ్యక్షులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, అగ్రికల్చర్ బోర్డు చైర్మన్లు, అన్ని అనుబంధ విభాగాల అధ్యక్షులు నాయకులు,వైసిపి నాయకులు, కార్యకర్తలు,గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడుతో రాష్ట్రానికి వెలుగులు

### మండల ప్రధాన కార్యదర్శి శేఖర్ రాజు



**పాలసముద్రం మండలం ఏప్రిల్ 4(ఆంధ్రపత్రిక):** వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపిస్తే రాష్ట్రంలో అభివృద్ధి జాడలు కనిపిస్తాయని ల ప్రధాన కార్యదర్శి శేఖర్ రాజు అన్నారు.పాలసముద్రం మండల ప్రాంతంలోని వివిధ గ్రామాల్లో గురువారం తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్నికల శంఖారావం పూరించారు.రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి భీమనేని చిట్టిబాబు ఆదేశాల మేరకు మండల ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో తెలుగు దేశం నాయకులు ఎన్నికల్లో గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బిజెపి అభ్యర్థి అయిన డాక్టర్ వి ఎం థామస్ ను గెలిపించాలని కోరుతూ మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నాయకులు వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలను ఇంటింటికీ వెళ్లి వివరించారు. టీడీపీ మేనిఫెస్టోను ఓటర్లకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శేఖర్ రాజు, నియోజకవర్గ యువత కార్య నిర్వాహ కార్యదర్శి తంగరాజు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు శాంబశివన్, సింహరాశిపురం పంచాయతీ ప్రధాన కార్యదర్శి చిన్నదురై, బూత్ కన్వీనర్ రామన్, సీనియర్ నాయకులు ఏలుమలై, నియోజకవర్గ ఐటీడీపీ అధికార ప్రతినిధి కంఠం ప్రతాప్ నాయుడు, నియోజకవర్గ యువత కార్యనిర్వా కార్యదర్శి హేమాద్రి, పురుషోత్తం, బాబు, ఎస్ఆర్ఆర్ కండ్రిగ పంచాయతీ ప్రధాన కార్యదర్శి ఎరుముల్లై,తదితర నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ





**తిరుమల, ఏప్రిల్ 4(ఆంధ్రపత్రిక):** తిరుపతి శ్రీ కోదండరామ స్వామివారి బ్రహ్మోత్సవాలకు గురువారం రాత్రి శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించారు. ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, తోమాల, సహస్రనామార్చన చేశారు. సాయంత్రం 5.30 నుండి రాత్రి 7 గంటల వరకు వేద ప్రబంధ శాత్తుమొర నిర్వహించారు. రాత్రి 7 నుండి 8.30 గంటల వరకు సేనాధిపతి ఉత్సవం, మేదినీపూజ, మృత్సంగ్రహణం, శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, ఆలయ డెప్యూటీ ఇఓ నాగరత్న, ఏఇఓ పార్థసారథి, సూపరింటెండెంట్ సోమశేఖర్, ప్రధాన అర్చకులు ఎపి.ఆనందకుమార్ దీక్షితులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**నేడు ధ్వజారోహణం :** శుక్రవారం ఉదయం 8 నుండి 8.25 గంటల మధ్య ధ్వజారో హణంతో స్వామివారి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభం కానున్నాయి. ఇందులో భాగంగా ఉదయం 6.30 నుండి 7.45 గంటల వరకు శ్రీ సీతాలక్ష్మణ సమేత శ్రీ కోదండ రామస్వామి వారు, ధ్వజపటము, చక్రతాళ్వారులకు తిరువీధి ఉత్సవం జరుగ నుంది. అనంతరం శ్రీ సీతాలక్ష్మణ సమేత శ్రీకోదండ రామ స్వామివారి సమక్షంలో ధ్వజారోహణం కార్యక్రమాన్ని నిర్వహించ నున్నారు. ప్రతి రోజు ఉదయం 8 నుండి 9.30 గంటల వరకు, రాత్రి 7 నుండి 8.30 గంటల వరకు వాహన సేవలు జరుగుతాయి.

**బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వివరాలు :** బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేటి ఉదయం - ధ్వజారోహణం, రాత్రి పెద్దశేష వాహనం, 6న ఉదయం - చిన్నశేష వాహనం, రాత్రి - హంస వాహనం, 7న ఉదయం - సింహ వాహనం, రాత్రి - ముత్యపుపందిరి వాహనం, ఉదయం - కల్పవృక్ష వాహనం, రాత్రి - సర్వభూపాల వాహనం, 9న ఉదయం - పల్లకీ ఉత్సవం, రాత్రి - గరుడ వాహనం, 10న ఉదయం - హనుమంత వాహనం, రాత్రి - గజ వాహనం, 11న ఉదయం - సూర్యప్రభ వాహనం, రాత్రి - చంద్రప్రభ వాహనం, 12న ఉదయం - రథోత్సవం, రాత్రి - అశ్వవాహనం, 13న ఉదయం - చక్రస్నానం, రాత్రి - ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

## ఆత్మకూరుకు ఆనం కుటుంబానికి

# ఆత్మీయ సంబంధం

**ఆత్మకూరు అభివృద్ధి చెందాలంటే ఆనం కుటుంబానికి సాధ్యం**
**బిజెపి ఆత్మీయ సమావేశంలో మంత్రి ఆనం వెల్లడి..**





**ఆత్మకూరు, ఏప్రిల్ 4 (ఆంధ్రపత్రిక) :** ఆత్మకూరు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే అది ఆనం కుటుంబానికి సాధ్యమని ఆత్మకూర్ ఉమ్మడి పార్టీల మాజీ మంత్రివర్యులు ఆనం రామనారెడ్డి బిజెపి ఆత్మీయ సమావేశంలో ఆనం కుటుంబం 1983 నుండి వారి పూర్వీకుల తరం ఆనం వెంకట్ రెడ్డి ఆత్మకూరు నియోజకవర్గం ప్రగతి పదములో అభివృద్ధి చేసి ముందుకు నడిపించారని ఆయన పేర్కొన్నారు ఆనాడు ఆత్మకూరు ప్రాంతానికి త్రాగునీరు అందించిన ఘనత ఆనం వెంకటరెడ్డి దే నని తెలియజేశారు క్రమని ఆత్మకూరు గ్రామం గ్రామంగా పంచాయతీగా ఈనాడు మున్సిపాలిటీగా విస్తరించటంతో ప్రజలు తాగునీటికి పలు కష్టాలు పడుతున్నటువంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి తాము శాసనసభ్యుడుగా మంత్రిగా పని చేసినప్పుడు సోమశిల నుండి తాగునీరు సాగునీరు ఆత్మకూరు మున్సిపాలిటీకి ఇరువైపుల రహదారులు విద్య వైద్య పరంగా భవనాలు ఆధునిక వైద్యం కోసం జిల్లా ఆసుపత్రికి దీటుగా అన్ని పరికరాలతో వంద పడకల వైద్యశాల నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాలు సైతం కళాశాలలో వైద్యశాలలు పాలిటెక్నిక్ కళాశాలలు పేద బడుగు బలహీన వర్గాల బంజారా భూములకు ఇందిరా జల ప్రభద్వారా సాగునీటి బోర్లు విద్యుత్ సోలార్లు అందించానని గుర్తు చేశారు ఎన్నో పేద కుటుంబాలకు అనేక సేవలందించి నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపించానని తెలిపారు ఆనాడు జరిగిన అభివృద్ధి తప్ప ఈ పదేళ్ల కాలంలో ఏమి అభివృద్ధి జరిగిందో బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు ఉమ్మడి కాంగ్రెస్ పాలనలో విద్య వైద్యం రహదారులు నడికుడి శ్రీకాళహస్తి రైలు మార్గం గురించి కొంత ఆలోచన చేసామని ఈనాడు ఆత్మకూరు నియోజకవర్గం మీదుగా మూడు నేషనల్ హైవేలు మంజూరు కాగా రెండు హైవేలు పూర్తయి ఒక హైవే మార్గం భూ సర్వే లు సిద్ధమై నిర్మాణానికి సిద్ధంగా ఉందని వెల్లడించారు ఆనాడు అభివృద్ధి కోసం ఆలోచన చెచమే తప్ప మరల ఆత్మకూరు నుండి పోటీ చేస్తామని అనుకోలేదు అన్నారు ఈనాడు దివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి ఈనాటి ముఖ్యమంత్రి తెలియకుండా ఒక ప్లైవుడ్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తే తమకు తెలియకుండా ఎలా ఏర్పాటు చేస్తారని ప్రభుత్వ నిధులు 18 కోట్లతో ప్రారంభించిన ప్లైవుడ్ ఫ్యాక్టరీని తమ సొంత జిల్లా బద్వేలు తరలించడం జరిగిందని ఎంత కక్షపూరిత విధానము ప్రజలు గమనించాలని గుర్తు చేశారు ఏ తప్పు చేయకుండా ఏమి దోచుకోకుండా 16 మాసాలు జైలుకు వెళ్లారు బహంగా జనాలకు చెప్పాలని సవాల్ 37 సంవత్సరాలు శాసనసభ్యులుగా 17 సంవత్సరాలు మంత్రిగా ఏ ప్రయోజనం ఆశించకుండా ప్రజలకు సేవ చేసానే తప్ప నేను ఏనాడు జైలుకు వెళ్లిన దాఖలాలు లేవని అలాగే నిరారంబరుడు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కూడా ఒక నిబద్ధత కలిగిన వ్యక్తిని తెలిపారు వేమిరెడ్డిని ఎదుర్కొనే సత్తా లేకనే నాలుగు సంవత్సరాలు రాజ్యసభ పదవీకాలం ఉండగా విజయ్ సాయి రెడ్డి నీకు ఎంపీ అభ్యర్థిగా రంగంలోకి దింపి ఈనాడు ఆయన్ని మోటర్ బైక్ తిప్పుతున్నాడని ఎద్దేవా చేశారు విజయ్ సాయి రెడ్డి అందరికీ మిత్రుడు తప్ప శాసనసభ కి లోకసభ కి మిత్రుడైనని అయినంత మాత్రాన జైలు మిత్రులుము కాదని పేర్కొన్నారు ఏ వన్. ఏ టు రోడ్లు వేయకుండానే దోసుకున్న వాళ్ళు కావాల్నా ఈనాడు మూడు పార్టీల ఉమ్మడి అభ్యర్థుల మైన శాసనసభ పార్లమెంటు అభ్యర్థులు కావాలా ప్రజలు ఆలోచించుకోవాలన్నారు ఆత్మకూరు నియోజకవర్గం లోనికి ప్రతి ప్రతి సెంటు పొలానికి నీరు అందించి భూములను సస్యశ్యామలం చేస్తానని హామీ ఇచ్చారు....

**ఆత్మకూరుకు ఆనంఒక వరం. ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి**

ఆత్మకూరు నియోజకవర్గం ఆనం కుటుంబానికి ఒక ప్రత్యేకమైన ఆత్మీయ సంబంధం ఉందని ఆత్మకూరు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఆత్మకూరు నియోజకవర్గానికి ఆనం ఒక వరమని పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు ఉమ్మడి పార్టీలు బలపరిచిన అభ్యర్థిగా ఇప్పుడు ఆత్మకూరు నియోజకవర్గం లో శాసనసభ అభ్యర్థిగా ఆనం రామ నారాయణరెడ్డిని పార్లమెంట్ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపిస్తే ఆత్మకూరు ని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తామని పేర్కొన్నారు.

ప్రస్తుతం ఆత్మకూర్ నియోజకవర్గంలో పరిశ్రమలు లేకనే గ్రామ గ్రామాల్లో చదువుకున్న యువత విదేశాలకు వెళ్లి వలస జీవితాలు గడుపుతున్నారని తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పరిశ్రమలు స్థాపించి నీ కళ్ళ ముందరే నీ బిడ్డల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తామని తెలియజేశారు మూడు పార్టీల కూటమి కలవడం ఒక అదృష్టమని ఎన్డీఏ అధికారంలోకి మన కలలన్నీ నెరవేరుతాయని ఉద్ఘటించారు క్రమశిక్షణకు మారుపేరైనటువంటి బిజెపి నిజాయితీకి మారుపేరు జనసేన అభివృద్ధికి అంబాసిడర్ చంద్రబాబు ఇరువురి అభ్యర్థులను ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని వెల్లడించారు ఈ కార్యక్రమంలో బిజెపి తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ముత్యాలమ్మ జాతరకు

# తరలి వచ్చిన భక్తులు

**-వెండి చీరలో భక్తులకు దర్శనమిచ్చిన ముత్యాలమ్మ తల్లి**
**-అమ్మవారికి వివిధ పూలతో అలంకరణ.**
**-ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి దంపతులు**





**గూడూరు, ఏప్రిల్ 4 (ఆంధ్రపత్రిక) :** భక్తులకు కోరిన కోర్కెలు తీర్చే..! కల్పవల్లిగా నిత్యం పూజలు అందుకుంటున్న చిల్లకూరు మండల పరిధిలోని తూర్పు కనుపూరు గ్రామం లో స్వయంభుగా వెలసియు న్న ముత్యాలమ్మ అమ్మవారి జాతరలో భాగంగా మూడవరోజు అమ్మవారు భక్తులకు వెండి చీరలో దర్శనమి చ్చారు. ముత్యాలమ్మకి పూలంగి సేవా, అమ్మవారిని వివిధ రకాల పూలతో అలంకరించారు. మూడవరో జు జాతర సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు జిల్లా నలుమూ లల నుండి భక్తులు పోటెత్తారు. దయగల ముత్యాలమ్మ తల్లి మమ్మలని కాపాడమ్మా..! అంటూ వెయ్యి కళ్ళ కుండలతో అమ్మవారి గుడి చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ..! అమ్మవారిని దర్శించుకొని మొక్కలు తీర్చుకున్నా రు. జాతరలో భాగంగా భక్తులు గంగ మిట్ట మీద తాత్కాలికంగా తాటి ఆకులతో వేసిన పూరిగుడిసెలో కొలువైయున్న పోలేరమ్మని భక్తులు దర్శించుకొని, మొక్కులు తీర్చుకున్నారు. జాతరలో భాగంగా మూడవరోజు ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి దంపతులు అమ్మవారిని దర్శించుకొని , మొక్కలు తీర్చుకున్నారు. వీరి వెంట దిలీప్ రెడ్డి , ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు. ముత్యాలమ్మ జాతరలో భాగంగా మూడవరోజు యారా శ్రీ గురునాథ స్వామి గ్రామోత్సవం తప్పెట్లు, తాళాలతో , కొమ్ము వాయిద్యాలతో అంగరంగ వైభవంగా జరిగింది. గురునాథ స్వామి గ్రామోత్సవంలో గొల్లలు గంగ పెట్టే వ్యక్తి గంగమ్మ తల్లికి పూజలు చేసి గొల్లలు వీర తాడులు గ్రామోత్సవం ముందుకు సాగడంతో భక్తులను కనువిందు చేసింది.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడులు..

**తొమ్మిది మంది పేకాట రాయుళ్లు అరెస్టు**
**రూ.రెండు లక్షలు నగదు స్వాధీనం...**



**యాదమరి ఏప్రిల్ 4 (ఆంధ్రపత్రిక) :** పేకాట స్థావరంపై పోలీసులు దా డులు చేసి 9 మందిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచిరూ. రెండు లక్షల ఏడు వేల రూపాయాల నగదును 4 ద్విచక్ర వాహనలు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు గురవారం మండలంలోని దలవా యి పల్లి గ్రామ శివారులో ఒక మామిడి తోపులో పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం రావడంతో ఎస్ఐ రామాంజినేయులు తన సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై రైడ్ చేసి 9 మందిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. పేకాట ఆడుతున్న వారి వద్ద నుండి రెండు లక్షల ఏడు వేల రూపాయాల నగదును 4 ద్విచక్ర వాహనలు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచనున్నట్లు చెప్పారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు నిషేధం

## కమిషనర్ అదితి సింగ్



**తిరుపతి, ఏప్రిల్ 4 (ఆంధ్రపత్రిక) :** తిరుపతి నగరంలో సింగిల్ యూజ్ కవర్లపై నిషేదం వున్నదని, ఉపయోగిస్తే చర్యలు తప్పవని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ తెలిపారు. కమిషనర్ ఆదేశాల మేరకు తిరుపతి పరిధిలోని సూపర్ మర్కెట్స్, బట్టల దుకాణాలు, కిరాణా షాపులు, పూల అంగళ్ళు, స్వీట్స్, బేకరీలు, పండ్ల వ్యాపారస్థలాల్లో తిరుపతి నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి ఆధ్వర్యములో శానిటరీ సూపర్ వైజర్లు, శానిటరీ ఇన్స్ స్పెక్టర్లు, శానిటరీ సెక్రటరీలు, శానిటరీ మేస్త్రీలు అందరు కలిసి 20 టీములుగా ఏర్పడి నగరం మొత్తం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బ్యాన్ పై గురువారం ఆకస్మిక దాడులు జరిపారు. ఇందులో భాగంగా 120 మైక్రాన్ కన్నా తక్కువ పరిమాణం ఉన్న కవర్లు, 51 మైక్రాన్ కన్నా తక్కువఉన్న ప్యాకెజీ ప్లాస్టిక్ బ్యాగ్స్, 60 జి.ఎస్.డబ్ల్యు పరిమాణం కన్నా తక్కువ ఉన్న నాన్ ఓవన్ పాలీప్రాఫిన్ బ్యాగ్స్, ఇతర ప్లాస్టిక్ ఫోర్క్స్, స్పూన్స్, కప్పులు, ప్లేట్స్, ధర్మాకోల్ కి సంబంధించిన వస్తువులు అమ్ముట గుర్తించి వారికి పెనాలిటీ విధించి హెచ్చరించడం జరిగింది. మరియు సూపర్ మర్కెట్స్, స్వీట్స్ షాపులందు ఎక్స్ ఫైర్ అయిన సరుకుల ప్యాకెట్లు, డేట్స్ లేని వస్తువులు అమ్మరాదని, అలా చేస్తే కఠినచర్యలు తీసుకోబడునని హెచ్చరించారు. ఆరోగ్య శాఖాధికారి యువ అన్వేష్ రెడ్డి షాపుల యజమానులకు, ప్రజలకు అవగాహన కల్పిస్తూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం వలన కలుగు అనర్థాల, నష్టాల గురించి తెలిపి అదేవిధంగా పర్యావరణ కాలుష్యం గురించి అవగాహన కల్గించారు. సోమవారం 105 కేజీలు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను సీజ్ చేసి రూ.40000 పెనాలిటీ వసూలు చేసిరి. తిరుపతి నగరపాలకసంస్థ పరిధిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు, వస్తువులు నిలువ చేసిన, అమ్మిన వాడినా వారికీ బారి పెనాలిటీ విధించి వారి ట్రేడ్ లైసెన్స్ రద్దు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోబడునని ఆరోగ్య శాఖాధికారి హెచ్చరించారు.

# నవోదయ ఫలితాల్లో

# విశ్వం విద్యార్థుల ప్రభంజనం

**నవోదయ విద్యాలయాలకు ఎంపిక అయిన 39 మంది విశ్వం విద్యార్థులు**



**తిరుపతి, ఏప్రిల్ 4 (ఆంధ్రపత్రిక) :** నవోదయ ఫలితాల్లో విశ్వం విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. నవోదయ విద్యాలయాలకు ఏకంగా 39 మంది విశ్వం విద్యార్థులు ఎంపికయ్యారు. జాతీయ స్థాయిలో 2024-2025 విద్యా సంవత్సరానికి జరిగిన జవహర్ నవోదయ విద్యాలయ పరీక్ష ఫలితాల్లో పీ.గంగా జైదీప్ రెడ్డి,వీ.లాస్య,ఎన్.లిఖిత,పీ. ఉదయ శ్రీ, జీ.లక్ష్మి శ్రీ,ఎన్.కేతన్ భాస్కర్, ఎన్.జ్యోష్ణ, ఏ.గౌతం కుమార్, ప్రవీణ్ , హేమంత్, శసంక్, కేథన్ తదితరులతో పాటు 39 మంది విశ్వం విద్యార్థులు సీట్లు సాధించారని కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ యన్.విశ్వనాథ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ యన్. విశ్వనాథ రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ యన్.విశ్వ చందన్ రెడ్డి, కరస్పాండెంట్ యన్.తులసీ విశ్వనాథ్ లు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ గత 34 సంవత్సరాలుగా జాతియ స్థాయిలో జరిగే సైనిక్, నవోదయ, మిలిటరీ స్కూల్స్ వంటి పోటీ పరీక్షలకు తమ సంస్థలో శిక్షణ ఇస్తూ జాతీయ స్థాయిలో ఉత్తమ ఫలితాలతో పాటు అత్యుత్తమ మార్కులు మరియు ర్యాంకులను విశ్వం విద్యార్థులు సాధిస్తునట్ల తెలియచేశారు.

## మాదిగల సింహ గర్జన కరపత్రాలు విడుదల చేసిన

## జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు చిక్కం జానయ్య మాదిగ



**మంత్రాలయం, ఏప్రిల్ 4 (ఆంధ్రపత్రిక) :** జై భీమ్ ఎమ్మార్పీఎస్ మంత్రాలయం నియోజకవర్గం ఉపాధ్యక్షులు గర్జి హనుమంతప్ప మాదిగ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం వి. తిమ్మాపురం, వగరూరు,చిలకలడోన గ్రామాల్లోని చలో కర్నూలు మాదిగల సింహ గర్జనకు సంబంధించినటువంటి కరపత్రాలు విడుదల చేసి, ఈ సందర్భంగా జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ మాట్లాడుతూ 30 సంవత్సరాల నుంచి మాదిగలకు ఎస్సీ వర్గీకరణ చేయకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జాప్యం చేస్తున్నారు దేనికి సంకేతమని ఆగ్రహం వ్యక్తం చేసి, ఆంధ్రప్రదేశ్లోనే మాదిగల జనాభా సంఖ్య ఎక్కువ ఉంటే కర్నూలు జిల్లాలో కూడా మాదిగల ఎక్కువ ఉన్నారు.రాజకీయ పదవులు కర్నూలు జిల్లాలోని ఇతర కులాలకు ఎక్కువ కట్టబెడుతున్నారు, మాదిగలకు రాజకీయ పదవుల్లో కూడా మోసం చేస్తున్నారు. రాబోయే రోజుల్లో జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జనరల్ స్థానాల్లో ఎమ్మెల్యేని ఎంపీలను గెలిపిస్తామని మాట్లాడి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాదిగల ఓట్లతోనే గద్దెనెక్కిమాదిగ డిమాండ్లను విస్మరిస్తున్నారు. మాదిగల అంటే పాలేరులు, బానిసలు కాదు మాదిగల అంటే క్షత్రియ వంశానికి చెందిన రాజులని నిరూపిస్తామని మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా కార్యదర్శి రత్నం మాదిగ, జై భీమ్ ఎంఆర్పిఎస్ మంత్రాలయం మండల నాయకులు గర్జి ప్రకాష్,జై భీమ్ ఎమ్మార్పీఎస్ వి. తిమ్మాపురం గ్రామ నాయకులు రామచిలకల విజయ్ కుమార్,రామచిలకల సుందర్ రాజ్, చిక్కం జోసెఫ్,చిక్కం ఆశీర్వాదం, మామిడి వీరేష్,చిక్కం రోగయ్య, రామచిలకల బుజ్జి, జై భీమ్ ఎమ్మార్పీఎస్ వగరూరు గ్రామ నాయకులు చిక్కం భూపతి,చిక్కం ఏసేపు,చిక్కము జీవరత్నం, రామచిలకల యువరాజు,చిక్కం జయరాజు, చిక్కం మత్తయ్య,చిక్కం అబ్రహం,రామచిలకల రామయ్య, రామచిలకల సుధాకర్,జై భీమ్ ఎమ్మార్పీ చిలకలదోన గ్రామ నాయకులు విలేఖరి రంగన్న,ప్రకాశం సుధాకర్,యువత తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మనిషిని చంపిన వారిని శిక్షించాలని

# కుటుంబీకులు డిమాండ్

**కేసు దర్యాప్తు చేసిన సిఐ**



**బంగారుపాళ్యం, ఏప్రిల్ 4(ఆంధ్రపత్రిక) ;** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం టేకుమంద గ్రామానికి చెందిన పురుషోత్తం అనే అతన్ని అతని బంధువులకు పొలం తగాదా ఉందని గత నెలలో బావి దగ్గర గొడవలో అదే గ్రామానికి చెందిన రమేష్,ఝాన్సీ, చిట్టెమ్మ, రాజకుమార్, శివయ్య,రంగమ్మ అందరూ కలిసి తీవ్రంగా కొట్టడంతో పురుషోత్తం సృహ లేకుండా పడిపోవడం తో వెంటనే అతన్ని కుటుంబ సభ్యులు బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించడం జరిగిందని అనంతరం పోలీస్టేషన్ లో వారిపై పిర్యాదు చేశామని మరుసటిరోజు పురుషోత్తం అస్వస్థతకు గురి కావడంతో మెరుగైన చికిత్స నిమిత్తం తిరుపతి స్విమ్స్ కు తరలించామని అక్కడ చికిత్స పొందుతూ మరణించాడని మృతుని కుటుంబ సభ్యులు తెలిపారు.దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయడం కూడా జరిగిందని నెలరోజులు అవుతున్న దౌర్జన్యం చేసి చావుకు కారణం అయిన వారిని అరెస్టు చేయలేదని వాళ్ళు ఇంతకు ముందు కూడా ఇలానే దౌర్జన్యం చేస్తుండేవారని దానిపై పోలీసులకు ఫిర్యాదు చేశామని మాకు న్యాయం జరగలేదు కాబట్టి విలేకరులను ఆశ్రయించామని ఇకనైనా వాళ్ళను అరెస్టు చేసి మాకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.దీనిపై స్థానిక సిఐ ని విలేకరులు వివరణ కోరగా కేసు విచారణలో ఉందని దర్యాప్తు చేస్తున్నామని కేసు దర్యాప్తు పూర్తయి నేరం రుజువైతే నిందితులను అరెస్టు చేసి శిక్షిస్తామని తెలిపారు.

## వేడుకగా కాళీమాత విగ్రహ ప్రతిష్ఠ

# ఆలయ కుంభాభిషేక మహోత్సవం



**బంగారుపాళ్యం-ఏప్రిల్ 4 (ఆంధ్రపత్రిక) ;** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలంలోని గుండ్లకట్టమంచి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ కాళి మాత విగ్రహ ప్రతిష్ఠ ఆలయ కుంభాభిషేక మహోత్సవ వేడుకలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు.వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య గణపతి పూజ,కలశ పూజ,హొమాలు, యజ్ఞాలు, అభిషేకలు నిర్వహించి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ చేసి నూతన ఆలయ కుంభాభిషేకం నిర్వహించారు. అనంతరం అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు,భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన టిడిపి మాజీ జెడ్పిటిసి కళావతి మహేంద్ర, మాజీ సర్పంచ్ చంద్రారెడ్డి,వైసిపి నాయకుడు మొగిలిరెడ్డి,చుట్టుపక్కల గ్రామస్తులు,గ్రామ పెద్దలు,మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వాలంటరీ వ్యవస్థకు టీడీపీ వ్యతిరేకం కాదు

## మాజీ మంత్రి అమర్



వి.కోట ఏప్రిల్ 4(ఆంధ్రపత్రిక): వాలంటరీ వ్యవస్థకు తెలుగుదేశం పార్టీ వ్యతిరేకం కాదని మాజీ మంత్రి అమరనాథ రెడ్డి పేర్కొన్నారు.ఇఫ్తార్ విందులో పాల్గొనేందుకు వచ్చిన ఆయన వి.కోట మండలంలో జరిగిన మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలు చేసే వాలంటీర్లకు మాత్రమే టిడిపి వ్యతిరేకమని టిడిపి వ్యవస్థకు తాము వ్యతిరేకం కాదన్నారు. వాలంటీర్లకు రాబోయే కూటమి ప్రభుత్వం తప్పక న్యాయం చేస్తుందని అయితే వారిని రెచ్చగొట్టడం ద్వారా వైయస్సార్సీపి రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తోందని ఆయన అన్నారు. ఎన్నికల కోడ్ ఉన్నందున ప్రభుత్వ ఉద్యోగులే పింఛన్లు పంపిణి చేయాలని పూర్తి స్థాయి ఉద్యోగులు కానటువంటి వాలంటీర్లను కాదని ఎన్నికల సంఘం స్పష్టం చేసిందన్నారు. గ్రామ వార్డు సచివాలయాల్లో 1.26 లక్షల మంది సిబ్బంది ఉన్నారని గ్రామంలో సగటున 45 మంది పింఛన్ హోల్డర్లు ఉంటున్నారన్నారు. ఆ లెక్కన రోజుకు 20 పింఛన్లు ఇస్తే ఇంటింటికి వెళ్లి రెండు రోజుల్లో మొత్తం పింఛన్ల ప్రక్రియ పూర్తవుతుందని అయితే పేదలు, వృద్ధులు, వికలాంగులు పింఛన్లతో జగన్ రెడ్డి కొత్త డ్రామా ఆడుతున్నారన్నారు. జగన్ రెడ్డి తన జీవితమంతా బూటకపు రాజకీయాలు, అసత్యపు ప్రచారాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారని అన్నారు.
ప్రతిపక్షాలను దూషించేందుకే వైయస్సార్సీపి పింఛన్ల పంపిణీని నిలిపి వేసిందని, కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చిన తరువాత ఇంటింటికి 4000 పింఛన్ ఇచ్చే బాధ్యత తీసుకోవడం జరుగుతుందని మరోసారి స్పష్టం చేశారు. వివేక హత్య, కోడి కత్తి డ్రామాలు ఆడి సానుభూతితో అధికారంలోకొచ్చిన జగన్ రెడ్డి ఇప్పుడు వృద్ధులను బలి చేసి తన రాజకీయపబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని, దీన్ని ప్రజలంతా గుర్తించాలన్నారు. ఈ మీడియా సమావేశంలో వి.కోట మండల నాయకులు రంగనాథ్, రాంబాబు, ఇక్బాల్,ధీరజ్, ఈశ్వర్,ఉమర్తదితరులు ఉన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ మంత్రి అమర్



వి.కోట ఏప్రిల్4(ఆంధ్రపత్రిక): పలమనేరు నియోజకవర్గం వికోట పట్టణంలోని జామియా మసీదు ఆవరణలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో గురువారం సాయంత్రం మాజీ మంత్రి అమరనాథ్ రెడ్డి పాల్గొన్నారు. మసీదులో ప్రార్థనల అనంతరం ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనారిటీ సోదరులందరికీ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఆ అల్లా దయతో మండలంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో కలకాలం ఉండాలని ఆకాంక్షించారు. వీరితోపాటు ఇక్బాల్ ,అఖిల్ ,ఉమర్,నాసిర్, మైనారిటీ సోదరులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో 9న ఉగాది వేడుకలు

### - పుష్ప పల్లకిలో అమ్మవారు దర్శనం

తిరుమల,ఏప్రిల్4(ఆంధ్రపత్రిక):సిరులతల్లి తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో ఈ నెల 9వ తేదీన ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఉదయం 10 గంటలకు కల్యాణోత్సవం, మధ్యాహ్నం 3 నుండి 4 గంటల వరకు శ్రీకృష్ణస్వామి ముఖ మండపంలో అమ్మవారి ఉత్సవర్లకు అభిషేకం నిర్వహిస్తారు. సాయంత్రం 6 నుండి రాత్రి 7.30 గంటల వరకు పుష్ప పల్లకిలో అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధులలో విహరించి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. రాత్రి 8 నుండి 8.30 గంటల వరకు పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా విఐపి బ్రేక్ దర్శనం, కుంకుమార్చన, ఊంజల్ సేవను టీటీడీ రద్దు చేసింది.

## లక్ష్మీపతి నాయుడు ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో బొల్లినేని

శ్రీకాళహస్తి ఏప్రిల్ 4 (ఆంధ్రపత్రిక): శ్రీకాళహస్తి మండలంలోని



రాచగున్నేరి మాజీ సర్పంచ్, జెకె స్టీల్ అధినేత , సేవా తత్పరుడు, టిడిపి సీనియర్ నాయకులు, బొల్లినేని జగన్నాథం నాయుడు గురువారం కమ్మ కొత్తూరు గ్రామంకు చెందిన టిడిపి నాయకులు రమేష్ నాయుడు తండ్రి లక్ష్మీపతి నాయుడు ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి టిడిపి మండల అధ్యక్షులు కామేష్ యాదవ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం కూటమి అభ్యర్థిని స్వాగతించడానికి వెళ్లిన బిజెపి శ్రేణులు



లేపాక్షి ఏప్రిల్ 4 (ఆంధ్రపత్రిక): లేపాక్షి మండల బిజెపి కన్వీనర్ ఎం. నరసింహామూర్తి ఆధ్వర్యంలో గురువారం నాడు ధర్మవరం పట్టణానికి ఎమ్మెల్యే అభ్యర్థి సత్య కుమార్ ను ఘన స్వాగతం పలకడానికి వెళ్లారు. ఇటీవల ధర్మవరం కూటమి అభ్యర్థిగా భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్ ను ఎంపిక చేయడం జరిగినది . ఈ కార్యక్రమం లో భాగంగా మొట్టమొదటిసారి ధర్మవరం పట్టణానికి విచ్చేయుచున్న సందర్భంగా పెద్ద ఎత్తున మండల వ్యాప్తంగా ఉన్న బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొని స్వాగతం పలికారు. తాము కూడా ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గ వ్యాప్తంగా బిజెపి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించి తమ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించి నరేంద్ర మోడీ కి గిఫ్ట్ అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల కన్వీనర్ ఎం నరసింహామూర్తి మండల నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలో చేరిన మాజీ సర్పంచ్

లేపాక్షి ఏప్రిల్ 4 (ఆంధ్రపత్రిక): మండల కేంద్రంలో ఉన్న మాజీ సర్పంచ్



రవీంద్రనాథ్ గత కొన్ని సంవత్సరాల నుంచి బిజెపి పార్టీలో కొనసాగారు. తిరిగి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి ఆహ్వానం మేరకు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు తిరిగి తన సొంత గూటికి వచ్చిన దానికంటే ఎక్కువగా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఎమ్మెల్యే బాలకృష్ణ తిరిగి ఎమ్మెల్యేగా చేసుకోవడానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ జయప్ప, కొండూరు సర్పంచ్ సిద్దు ,మారుతి ప్రసాద్ ,దేవనల్లి ఆనంద్, మాజీ ఎంపీపీ ఆనంద్ ,సిటీ ఆంజనేయులు, నాగలింగారెడ్డి ,బుల్లెట్ రవి ,తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్లూరు బైరాపురం మల్రెడ్డిపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక



లేపాక్షి ఏప్రిల్ 4 (ఆంధ్రపత్రిక): హిందూపురం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి టీఎన్ దీపికా వేణు, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘని ఆధ్వర్యంలో లేపాక్షి మండలం కల్లూరు బైరాపురం మల్రెడ్డిపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైసిపి అసెంబ్లీ అభ్యర్థి దీపిక మాట్లాడుతూ, హిందూపురంలో 40 ఏళ్ల నుంచి టిడిపి పార్టీ అధికారంలో ఉంది అభివృద్ధి ఏమి జరగలేదని, రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నందమూరి బాలకృష్ణ హైదరాబాదులో ఉంటున్నారని ,ఇప్పుడు కూడా ప్రజలకు అందుబాటులో లేకుండా ఉంటున్నాడని, తెలియజేశారు. కానీ నేను ఇక్కడ లోకల్ వ్యక్తి మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ఏ సమస్య వచ్చినా మీ యొక్క సమస్యకు స్పందించి వెంటనే పరిష్కారం చూపుతానని తెలియజేశారు. జగనన్న చేసిన అభివృద్ధి సంక్షేమం హిందూపురంలో ఎమ్మెల్యేగా గెలిపిస్తుందని ,పేద ప్రజలకు మేలు చేసే జగనన్న ప్రభుత్వం మళ్ళీ వస్తేనే ఇంటింటాఅభివృద్ధి సంక్షేమం కొనసాగుతాయని, ప్రతి ఒక్కరి సంక్షేమం జగనన్న లక్ష్యం, పేద వర్గాలు బాగుపడాల నే లక్ష్యంతో అనేక సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగనన్నద ని, గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని వాలంటీర్ వ్యవస్థ ద్వారా సీఎం జగనన్న నిరూపించారని ,ఫ్యాన్ ఇంట్లో ఉండాలి, సైకిల్ ఇంటి బయట ఉండాలి, తాగేసిన టీ గ్లాసు షింక్ లో ఉండాలని తెలియజేశారు. అధికారంలో రాడానికి చంద్రబాబు ఆరువందల హామీలు ఇచ్చారని అధికారంలో రాగానే మేనిఫెస్టో చెత్తబుట్టిన వేశారని తెలియజేశారు .మన జగనన్న మనకోసం అమ్మ ఒడి పథకం అయితే నేమి రైతు భరోసా పథకం అయితే నేమి ఒకటవ తారీఖున పెన్షన్ల కార్యక్రమం అయితేనేమి వైయస్సార్ చేయూత ,ఈ బీసీ పథకం అయితే నేమి ,వైఎస్సార్ ఆసరా పథకాలను కూడా ఎన్నో పథకాలు అమలు చేశాడని ,కావున ఈసారి 2024 లో జరిగే ఎన్నికలలో అసెంబ్లీ అభ్యర్థిగా టీఎన్ దీపికను, ఎంపీ అభ్యర్థిగా బోయ శాంతమ్మను గెలిపించాలని, ఫ్యాన్ గుర్తుకే రెండు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణస్వామి జెడ్పిటిసి బాణాల శ్రీనివాసరెడ్డి వైస్ ఎంపీపీ లీలావతి స్థానిక సర్పంచ్ వసుంధర ప్రభాకర్ సర్పంచ్ ఆదినారాయణ మంజునాథ్ ఎంపీటీసీలు చలపతి జే కే ప్రభాకర్ అశ్వతప్ప నాయకులు మరియు జెసిఎస్ కన్వీనర్లు సింగల్ విండో అధ్యక్షులు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

### 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి గెలిపించండి : నారా భువనేశ్వరి



బేతంచెర్ల: ఏప్రిల్ ,4(ఆంధ్రపత్రిక): బేతంచెర్ల మండలం హెచ్. కొట్టాల, గోరుమానుకొండ గ్రామాలలో తెలుగుదేశం పార్టీ అధినేత శ్రీ నారా చంద్రబాబు నాయుడు నంద్యాలలో అక్రమ అరెస్టు ను జీర్ణించుకోలేక తీవ్ర మనో వేదనకు గురై మరణించిన కార్యకర్తల కుటుంబాలను " నిజం గెలవాలి " కార్యక్రమంలో భాగంగా నారా భువనేశ్వరి మరణించిన కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించడం జరిగింది. హెచ్ కొట్టాల గ్రామంలో " కోడి నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను, గోరుమానుకొండ గ్రామంలో తుపా కుల బాల వెంకటేశ్వర్లు కుటుంబాలను కలిసి పరామర్శించడం జరిగింది.అనంతరం నారా భువనేశ్వరి మాట్లాడుతూ... రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు ను జీర్ణించు కోలేక మరణించారని, తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుం బాలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.రానున్న ఎన్నికల్లో రాక్షస పాలనకు అంతం పలికి రామరాజ్యం తీసుకురావాలని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు ఈ కార్యక్రమంలోడోన్ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, నంద్యాల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, కోట్ల రాఘవేంద్ర రెడ్డి, నంద్యాల పార్లమెంటు ఉపాధ్యక్షుడు పోలూరు వెంకటేశ్వర రెడ్డి బేతంచెర్ల మండల కన్వీనర్ ఉన్నం ఎల్లా నాగయ్య, పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్న లక్ష్మి, పోలూరు రాఘవ రెడ్డి, బుగ్గన ప్రభాకర్ రెడ్డి, బీమేష్ రెడ్డి, రవీంద్ర నాయక్, మోహన్ గౌడ్ , విజయ్ , గోపాల్ రెడ్డి, దస్తగిరి , వారల రాముడు , లొద్ద రామమద్దయ్య ,లొద్ద శేఖర్ , మాధవ్ ,తిమ్మయ్య ,పాల్గొన్నారు.

## పోలీసులతో భయపెడితే చూస్తూ ఊరుకోము

### ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేస్తాం : కోట్ల



డోన్ ఏప్రిల్ 4 (ఆంధ్రపత్రిక) : తెలుగుదేశం పార్టీ నాయకులను కార్యకర్తలను పోలీసులతో భయపడితే చూస్తూ ఊరుకోమని ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తామని మాజీ కేంద్రమంత్రి డోన్ టిడిపి అభ్యర్థి కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి హెచ్చరించారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికార పార్టీకి పోలీసులు వత్తాస్ పలకడం మంచిది కాదని తెలిపారు. డోన్లో ఇద్దరు పోలీస్ అధికారులు మంత్రి బుగ్గన అడుగుజాడల్లో నడుస్తున్నారని, కార్యకర్తలను వారు బెదిరిస్తున్నారని , పద్ధతి మార్చుకోకపోతే ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. గత నాలుగు సంవత్సరాలుగా డోన్ లొనే పాతుకపోయినా అధికారులను సిబ్బందిని మార్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనకు ప్రజలు విసిగిపోయారని అన్నారు. మద్యం ఇసుక వ్యాపారాల్లో అక్రమంగా లక్షల కోట్ల రూపాయలు కొల్లగొట్టారని ఆరోపించారు. కర్షక కార్మిక ఉద్యోగ వ్యాపార వర్గాలని జగన్ పాలనలో తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం ఎంతో అవసరమని అన్నారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి నూతన నాగేంద్ర నాథ్ రెడ్డి డోనుకు చేసిందేమీ లేదని ఆరోపించారు. తమహాయం లోనే డోన్ ఎంతో అభివృద్ధి సాధించిందని, గాజులదిన్నె ప్రాజెక్టు నుంచి తాగునీటిని సరఫరా చేసిన ఘనత మాకే దక్కిందని తెలిపారు. గోరుకల్లు రిజర్వాయర్ పేరుతో కోట్ల రూపాయల కొల్లగొట్టారని ఆ ప్రాజెక్టు వల్ల ప్రజలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. పల్లెలు తాగునీటి సమస్యతో తల్లడిల్లిపోతున్నాయని ఇదేనా మీరు చేసిన అభివృద్ధి అని బుగ్గన ప్రశ్నించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని తమ కార్యకర్తలను నాయకులను బెదిరిస్తే చూసుకో ఊరుకోమని హెచ్చరించారు. బుగ్గన చేసే అరాచకాలు అక్రమాలకు విసుకు చెంది తమ పార్టీలోకి చేరుతున్నారని రాబోయే ఎన్నికల్లో బుగ్గనకు ఓటమి తప్పదని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, మున్సిపల్ వైస్ చైర్మన్ కోట్రికే హరికిషన్ దేశం నాయకులు కోట్రీకే ఫణిరాజ్, వలసల రామకృష్ణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ టీఇ కేశన్న గౌడ్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మురళి కృష్ణ గౌడ్, టిడిపి మండల అధ్యక్షులు శ్రీనువాసులు, పట్టణ కార్యదర్శి డిష్ రఫీ, మాజీ సర్పంచ్ కేశవయ్య గౌడ్, విజయ భట్టు బీజేపీ నాయకులు వద్దే మహారాజ్, బొంకూరు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సిఆర్ రాజన్ పదవీ స్వీకారానికి గౌరవప్రదంగా కలిసిన భీమనేని చిట్టిబాబు!



పాలసముద్రం మండలం ఏప్రిల్ 4(ఆంధ్రపత్రిక): రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి భీమ నేని చిట్టిబాబు మరియు చిత్తూరు పార్లమెంట్ కార్యదర్శి వాసు నాయుడు గురువారం చిత్తూరు పార్టీ కార్యాలయంలో చిత్తూరు పార్లమెంట్ అధ్యక్షులుగా నూతన నియమితులైన సిఆర్ రాజన్ పదవీ స్వీకారా నికి గౌరవప్రదంగా కలిసి అభినందనలు తెలిపారు . ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున పాలసముద్రం మండలనికి చెందిన నాయకులు పాల్గొన్నారు.

## డోన్‌లో బుగ్గనకు బిగ్ షాక్

### టిడిపిలో చేరిన మున్సిపల్ వైస్ చైర్మన్



డోన్, ఏప్రిల్ 4, (ఆంధ్రపత్రిక): రాష్ట్ర ఆర్థిక మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న డోన్ నియోజకవర్గం లో రోజురోజుకు వైసీపీని వీడి టిడిపిలో చేరే వారి సంఖ్య పెరిగిపోతుంది. ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి కి కుడి భుజంగా ఉన్న ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు, డోన్ మున్సిపల్ వైస్ చైర్మన్ కోట్రికే హరికిషన్ గురువారం వేలాదిమంది తన అనుచరులతో మాజీ కేంద్రమంత్రి, అసెంబ్లీ టిడిపి అభ్యర్థి కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కోట్ల దంపతులు స్వయంగా హరి కిషన్ ఇంటికి వెళ్లి వారిని పార్టీలోకి చేర్చుకున్నారు. డోన్ పట్టణంలో కొట్రికె కుటుంబానికి రాజకీయంగా ఎంతో మంచి పేరు ఉంది. డోన్ మాజీ ఎమ్మెల్యే కె.వి కృష్ణమూర్తి తనయుడైన హరికిషన్ ఆర్యవైశ్య సంఘంలో మంచి పట్టు ఉంది. గత మూడు దశాబ్దాల నుంచి కోట్ల కుటుంబానికి ఎంతో విధేయులుగా ఉన్నా హరికిషన్ కుటుంబీకులు గత దశాబ్ద కాలం క్రితం నుంచి వైసీపీలో చేరి బుగ్గనకు అండగా నిలిచారు.2014, 2019 ఎన్నికల్లో బుగ్గన విజయం సాధించడంలో హరి కిషన్ కీలకపాత్రను పోషించారు. గత మున్సిపల్ ఎన్నికల్లో డోన్ మున్సిపాలిటీ జనరల్ గా కేటాయించారు. అయితే మున్సిపల్ చైర్మన్ గా హరికిషన్ పేరును తెరమీ దకు తీసుకొచ్చారు. తర్వాత ఏ మంత్రాంగం నడిచిందో తెలియదు గాని మున్సిపాలిటీ బీసీ జనరల్ గా మార్చారు. దీంతో తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు. ఎట్టకేలకు డోన్ మున్సిపల్ వైస్ చైర్మన్ గా హరికిషన్ ను ఎన్నుకున్నారు. దీంతో నాటి నుంచి అసంతృప్తిగా ఉన్న హరికిషన్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వచ్చారు. గత కొద్ది రోజులుగా మంత్రి బుగ్గన బుజ్జగింపు కార్యక్రమాలకి శ్రీకారం చుట్టిన ఫలితం లేకపోయింది . గురువారం కోట్ల దంపతుల సమక్షంలో హరికిషన్ దంపతులు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. హరి కిషన్ తో పాటు పట్టణంలోని తారక రామా నగర్ కు చెందిన ఎద్దు పెంట వెంకటేశ్వర్లు కూడా టిడిపిలో చేరిపోయారు. డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్లకే వెంకటశెట్టి మనుమ డైన హరికిషన్ కు డోన్ పట్టణంలో మంచి పట్టు ఉంది. ఏదేమైనా హరికిషన్ టిడిపిలో చేరడం ఆర్థిక మంత్రి బుగ్గనకు కాసింత ఎదురుదెబ్బేనని, వైసీపీ నేతలు రోజురోజుకు టిడిపిలో చేరే వారి సంఖ్య పెరిగి పోవడం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. హరికిషన్ తో పాటు ఆర్యవైశ్య సంఘ ప్రముఖులందరూ కార్యక్రమానికి విశేషం. ఈ కార్యక్రమంలో దేశం నేత లక్క సాగరం లక్ష్మిరెడ్డి టిడిపి రాష్ట్ర కార్యదర్శులు కోట్రీ కే ఫణిరాజ్, వలసల రామకృష్ణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ టీ ఇ కేశన్న గౌడ్,సుధీష్ రాజ్, ఓబులాపురం శేషిరెడ్డి ,చిట్యాల మద్దయ్య గౌడ్,శీలం భాస్కర నాయుడు, కిరణ్ యాదవ్, పాతపేట ప్రవీణ్ రాజ్, కెంచె రాధాకృష్ణ పాల్గొన్నారు

## చిలమత్తూరు మండలంలో టీడీపీకి భారీ షాక్...

### -భారీగా వైస్సార్సీపీలోకి చేరికలు....

హిందూపురం, ఏప్రిల్ 4 ( ఆంధ్రపత్రిక ): వైస్సార్సీపీ నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి సమక్షంలో



చిలమత్తూరు గ్రామ పంచాయతీకి చెందిన సుమారు టీడీపీ, జనసేన నుంచి 100 కుటుంబాలు వైస్సార్సీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా గుడ్డంపల్లి వేణు రెడ్డి కండువాలు వేసి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. చిలమత్తూరు గ్రామ పంచాయతికి చెందిన వై రహమతుల్లా, వై సుహాని,వై సాలెహా,ఇద్దు,అస్లాం భాష,బాబా, వై జె బి ఉల్లా,వై భక్తర్వలి,వై రహమతుల్లా,మదారి,వై హసీనా హాలీ,ఇజాయితుల్ల,ఇనాయత్ భాషా, ఇమాన్ భాష తదితర 100 కుటుంబాలు పార్టీలోకి చేరారు. సందర్బంగా పార్టీలోకి చేరిన వారు మాట్లాడుతూ రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బాలకృష్ణ కార్యకర్తల బాగోగులు కూడా పట్టించుకోవడం లేదన్నారు. 2019 ఎన్నికల్లో సీఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను 99% అమలు చేశారన్నారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలోకి చేరడం జరిగిందన్నారు. చిలమత్తూరు మండలంలో రోజురోజుకు పెరిగిపోతున్న వలసల వలన త్వరలో టిడిపి పార్టీ చిలమత్తూరు మండలంలో ఖాళీ అవ్వబోతుందన్నారు. ఎమ్మెల్యేగా దీపికను, ఎంపీ బోయ శాంతమ్మను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘని, ఎంపీపీ పురుషోత్తం రెడ్డి, సర్పంచ్ సంధ్య, నాయకులు అన్సర్ అలీ, సుందర్ రాజు, తదితర ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధర్మవరం తరలిన పురం బీజేపీ నాయకులు

హిందూపురం, ఏప్రిల్ 4 ( ఆంధ్రపత్రిక ) : ఎన్డీఏ కూటమి అభ్యర్థి భారతీయ జనతా పార్టీ జాతీయ



కార్యదర్శి సత్య కుమార్ కి ఎన్డీఏ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటన తర్వాత మొట్టమొదటిసారిగా ధర్మవరా నికి విచ్చేయుచున్న సత్య కుమార్ కు స్వాగతం పలకడానికి స్థానిక బీజేపీ నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సత్య కుమార్ కు పురం బీజేపీ నాయకులు ఘన స్వాగతం పలికి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఎన్నికల్లో సత్య కుమార్ విజయం కోసం శాయ శక్తుల కృషి చేస్తామన్నా రు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆదర్శ్ కుమార్,నగేష్, తదితర బీజేపీ నాయకులు ఉన్నారు.

## రాష్ట్రం బాగుండాలంటే టీడీపీని ఆదరించాలి

హిందూపురం, ఏప్రిల్ 4 ( ఆంధ్రపత్రిక ): రాష్ట్రం బాగుండాలన్న, నియోజకవర్గం అన్నివిధాలా



అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. గురువారం పూల కుంట గ్రామంలో నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ యువతకు జాబు రావాలన్నా, రాష్ట్రానికి పరిశ్రమలు రావాలన్నా టీడీపీ అధికారంలోకి రావాలని పిలుపునిచ్చారు. ఒక్క చాన్సతో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అరాచకాలు, అప్పులతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన నందమూరి బాలకృష్ణ, ఎంపీ అభ్యర్థి బికె పార్థసారథికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఇప్పుడు రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టీడీపీ అధినేత చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, గ్రీన్ పార్క్ నాగరాజు, ఆనంద్, శివ, అశ్వత్ రెడ్డి,ఆదినారాయణ, మంగేష్, రాము, భారీ ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలతో అన్ని వర్గాలకు న్యాయం

హిందూపురం, ఏప్రిల్ 4 ( ఆంధ్రపత్రిక ): టీడీపీ అధికారంలోకి వస్తేనే ప్రతి కుటుంబానికి సంక్షేమం



అందుతుందని టీడీపీ నాయకులు పేర్కొ న్నారు. గురువారం మునిసిపల్ పరిధిలోని 34వ వార్డు మేళాపురంలో టీడీపీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. టీడీపీ అధికారంలోకి వస్తే అమలు చేసే సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ప్రతి ఇంటికి ఏడాది మూడు ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయా ణం, పూర్ టు రిచ కార్యక్రమంతో పేదలను ధనికులను చేయడం వంటి పథ కాలు అందుతాయని వివరించారు. వైసీపీ పాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తు చేస్తూ టీడీపీ అధికారంలోకి రాగానే ప్రజలకు మంచి జరుగుతుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి షఫీఉల్లా,పట్టణ అధ్యక్షుడు డిఈ రమేష్, క్లస్టర్ ఇంచార్జి చంద్రమోహన్, వార్డ్ ఇంచార్జ్ మొహమ్మద్ అమీన్, ఐటిడిపి అధ్యక్షులు నజీర్ అహ్మద్, బూత్ ఇంచార్జి నిజాం, మక్బూల్, నబీ రసూల్, అమీర్జాన్, టీడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పవన్ కార్యకర్తలను కలుసుకోరు

(మొదటిపేజీ తరువాయి)

ఆయన దగ్గరకు కూడా రానివ్వడని చెప్పారు. పవన్‌కు కార్యకర్తలు వచ్చి షేక్‌హ్యాండ్ ఇవ్వకూడదని.. వారిని అడ్డుకునేందుకు ఒక్కొక్కరికి రూ.50వేల చొప్పున జీతాలిచ్చి బౌన్సర్లను పెట్టుకున్నారని తెలిపారు. రోజుకు మూడు షిఫ్టుల్లో ఆ బౌన్సర్లు పనిచేస్తున్నారని విమర్శించారు. ప్రజలు ముట్టుకోకూడదని.. షేక్‌హ్యాండ్ ఇవ్వకూడదనే పవన్ కల్యాణ్.. బ్లేడ్‌బ్యాచ్ వచ్చేస్తోందంటూ పవన్ నెపం వేయడం హాస్యాస్పదంగా ఉందని ఆరో పించారు. ప్రజల దగ్గరకు రాలేనప్పుడు పవన్ కళ్యాణ్‌కు రాజకీయాలు ఎందుకని ప్రశ్నించారు. తామంతా ప్రజల్లోనే తిరుగుతున్నాం కాదా.. తమపై బ్లేడ్ బ్యాచ్ దాడులు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. పిరికితనం, చేతకానితనంతోనే పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు ఉన్నాయని విమర్శించారు. కార్యకర్తలను దగ్గరకు కూడా రానివ్వడని చెప్పారు. పవన్ చుట్టూ రోజుకు మూడు షిఫ్టుల్లో బౌన్సర్లు పనిచే స్తున్నారని తెలిపారు. చుట్టూ బౌన్సర్లను పెట్టుకున్న పవన్ కళ్యాణ్.. బ్లేడ్ బ్యాచ్ అంటూ వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదమని పేర్కొన్నారు. పిరికితనం, చేతకానితనంతోనే పవన్ వ్యాఖ్యలు ఉన్నాయని విమర్శించారు.

# ఆగని చంద్రబాబు అరాచకాలు..

(మొదటిపేజీ తరువాయి)

వాలంటీర్ వ్యవ స్థపై చంద్రబాబు కుట్రలు చేశారని మండిపడ్డారు. వాలంటీర్లపై నిమ్మగడ్డ రమేశ్‌తో ఫిర్యాదు చేయించారని పేర్కొన్నారు. వాలంటీర్లను తప్పించాలని లేఖ ఇప్పించింది ఆయనే అని పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం మీడియాతో మాట్లాడుతూ.. వాలంటీర్ల వ్యవస్థపై కుట్రతో చంద్రబాబుపై ప్రజల్లో వ్యతిరేకత ఇంకా పెరిగిపోయిం దని విమర్శించారు. పెన్షన్ల విషయంలో తమపై ప్రజాగ్రహం వస్తుందని టీడీపీ గుర్తించిందని.. కానీ చంద్ర బాబు ఎంత సంజాయిషీ ఇచ్చినా జనం నమ్మరని సజ్జల విమర్శించారు. గతంలో ఒకటో తేదీన వాలంటీర్ వ్యవస్థ ద్వారా రాష్ట్రంలో 80 శాతం పెన్షన్ పంపిణీ పూర్తయ్యేదని.. కానీ ఇప్పటివరకు 60 శాతం పెన్షన్ల పంపిణీ మాత్రమే జరిగిందని చెప్పారు. పైగా స్వయంగా వెళ్లి తెచ్చుకోవాల్సి రావడంతో వృద్ధులు, దివ్యాంగులు కష్టపడుతున్నారని తెలిపారు. ఈ విషయంలో చంద్రబాబుపై ప్రజల్లో వ్యతిరేకత రావడంతో వాలంటీర్లకు మద్దతుగా మాట్లాడుతున్నారని చెప్పారు. చంద్రబాబుకు సమాజంలో ఉండే అర్హత లేదని విమర్శించారు. ఈసీపై ఒత్తిడి తీసుకొచ్చి పెన్షన్లు అడ్డుకున్నారని తెలిపారు. ప్రధాని సభ వైఫల్యాన్ని చంద్రబాబు, దగ్గుబాటి పురంధేశ్వరి రాష్ట్ర పోలీసులపై రుద్దే ప్రయత్నం చేశారని సజ్జల అన్నారు. 20 మంది ఎస్పీలపై పురంధేశ్వరి ఫిర్యాదు చేయడం దారుణమని అన్నారు. పవన్ పార్టీ ఎందుకు పార్టీ పెట్టారో అర్థం కావడం లేదు.. ఎన్నికల ముందే కూటమి దివాలీ తీసిందని విమర్శించారు. షర్మిల తెలంగాణలో ఎందుకు పార్టీ పెట్టారో తెలియదు.. ఏపీకి వచ్చి ఎందుకు పోటీ చేస్తున్నారో తెలియదు.

# కేజ్రీవాల్‌కు ఢిల్లీ కోర్టులో ఊరట

(మొదటిపేజీ తరువాయి)

గురువారం రోజున తిరస్కరిం చింది. సీఎం పదవిలో కొనసాగాలా వద్ద అనే అంశం కేజ్రీవాల్ వ్యక్తిగతంగా నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది కోర్టు తెలిపింది. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఈడీ కస్టడీలో ఉన్నందున కేజ్రీవాల్‌ను సీఎం పదవి నుంచి తొలగించాలని కోరుతూ వారం రోజుల క్రితం ఢిల్లీ హైకోర్టులో పిల్ దాఖలైంది.హిందూ సేన జాతీయ అధ్యక్షుడు, సామాజిక కార్యకర్త విష్ణు గుప్తా ఈ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. ఈ అంశంలో ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని తెలిపింది. దీనిపై ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ లేదా రాష్ట్రపతి నిర్ణయం తీసుకో వాల్సి ఉంటుందని జస్టిస్ మన్మోహన్, జస్టిస్ మన్మీత్ ప్రీతమ్ సింగ్ అరోడాతో కూడిన బెంచ్ తెలిపింది. దీంతో జైలు నుంచే బాధ్యతలు నిర్వర్తించే అవకాశం కేజ్రీవాల్‌కు కలిగింది. కాగా ఢిల్లీ సీఎంగా కేజ్రీవాల్‌ను తొలగించాలంటూ పిల్ దాఖలు కావడం ఇది రెండోసారి కావడం గమనార్హం. .సూరజ్ సింగ్ యాదవ్ అనే వ్యక్తి మార్చి28న పిటిషన్ దాఖలు చేయగా దానిని న్యాయస్థానం కొట్టివేసింది.

# రాహుల్ ఆస్తుల విలువ 20కోట్లు..

(మొదటిపేజీ తరువాయి)

రూ.9.24 కోట్లు. ఇందులో రూ.55 వేల నగదు, రూ.26.25 లక్షల బ్యాంకు డిపాజిట్‌లు, బాండ్‌లు, షేర్‌ల విలువ రూ.4.33 కోట్లు, మ్యూచ్యువల్ ఫండ్స్ విలువ రూ.3.81 కోట్లు, రూ.15.21 లక్షల విలువైన గోల్డ్ బాండ్స్, రూ.4.20 లక్షల విలువైన బంగారు ఆభరణాలున్నట్టు అఫిడవిట్‌లో రాహుల్ గాంధీ ప్రస్తావించారు. ఇక స్థిరాస్తుల విషయానికొస్తే...వీటి విలువ రూ.11.15 కోట్లుగా ఉంది. ఢిల్లీలోని మెహరౌలీలో వ్యవసాయ భూమి ఉంది. ఈ భూమిని రాహుల్‌తో పాటు ప్రియాంక గాంధీ కలిసి కొనుగోలు చేశారు. గురుగావ్‌లో సొంతగా ఆఫీస్ ఉందని అఫిడవిట్‌లో తెలిపారు. ప్రస్తుతం ఈ భూమి విలువ రూ.9 కోట్లుగా ఉంది. అయితే...ఈ భూమి వారసత్వంగా వచ్చినట్టు వివరించారు. తనపై ఉన్న పోలీస్ కేసుల గురించీ అందులో ప్రస్తావించారు. ఇందులో ఓ పోక్సో కేసు కూడా ఉంది. సోషల్ మీడియాలో అత్యాచార బాధితారులి కుటుంబ సభ్యుల వివరాలు బయట పెట్టినందుకు ఈ కేసు నమోదైంది. బీజేపీ నేతలు వేసిన పరువు నష్టం దావా కేసులూ ఆయనపై ఉన్నాయి. 2019 లోక్‌సభ ఎన్నికల్లోనూ రాహుల్ గాంధీ వయనాడ్ నుంచే పోటీ చేసి గెలుపొందారు. ఈ సారి ఆయనకు పోటీగా సీపీఐ నేత అన్నీ రాజా, బీజేపీ చీఫ్ కే సురేంద్రన్ బరిలోకి దిగారు.

# అవినాష్‌రెడ్డి బెయిల్ రద్దు చేయాలి: సిబిఐ

(మొదటిపేజీ తరువాయి)

ఉల్లంఘించారని తెలిపింది. అవినాష్‌రెడ్డి, ఇతర నిందితులు అత్యంత ప్రభావితం చేసే వ్యక్తులు. నిందితులు ఇప్పటికే పలువురు సాక్షులను ప్రభావితం చేశారు. వివేకా హత్యకేసులో దస్తగిరి కీలక సాక్షి, అప్రూవర్. అతనితో పాటు కుటుంబ సభ్యులనూ నిందితులు బెదిరిస్తున్నట్టు దస్తగిరి చెబుతున్నారు. బెదిరింపులు, ప్రలోభాల నుంచి దస్తగిరి, ఇతర సాక్షులను కాపాడాలంటే అవినాష్ బెయిల్ రద్దు చేయాలి‘ అని సీబీఐ కోరింది.

# మరో రెండు స్థానాల్లో అభ్యర్థుల ప్రకటన

(మొదటిపేజీ తరువాయి)

విడుదల చేశారు. అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జనసేన అభ్యర్థిగా మండలి బుద్ధప్రసాద్ పేరును ప్రకటించారు. అలాగే రైల్వే కోడూరు అభ్యర్థిగా అరవ శ్రీధర్‌ను ఎంపిక చేశారు. వీరిద్ది ఎంపికపై పార్టీ నేతలతో చర్చించి నిర్ణయం తీసుకున్నారు. వీరి ఎంపికను ధృవీకరిస్తూ జనసేన అధికారిక ప్రకటన విడుదల చేసింది. అయితే, రైల్వే కోడూరు స్థానానికి ఇప్పటికే యనమల భాస్కరరావు పేరును ప్రకటించారు. ఈయన అభ్యర్థిత్వంపై సర్వే నిర్వహించగా.. వ్యతిరేక ఫలితాలు వచ్చాయి. దాంతో అభ్యర్థి పేరును మార్చేశారు. భాస్కరరావు స్థానంలో అరవ శ్రీధర్‌ను ఎంచుకున్నారు. కాగా, మిగిలిపోయిన పాలకొండ అసెంబ్లీ స్థానానికి ఒకటి రెండు రోజుల్లో అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉందని జనసేన నాయకులు చెబుతున్నారు. అభ్యర్థిపై పార్టీ శ్రేణుల అభిప్రాయాలను సేకరిస్తున్నారని, దాదాపు ఒక నిర్ణయానికి వచ్చేశారని అంటున్నారు. వీలైనంత త్వరగా పాలకొండ అభ్యర్థిని ప్రకటించేందుకు పార్టీ చీఫ్ సిద్ధంగా ఉన్నట్లు నేతలు చెబుతున్నారు. జనసేన, బీజేపీ, టీడీపీ పొత్తులో భాగంగా ఏపీలో 21 అసెంబ్లీ స్థానాల్లో జనసేన పార్టీ పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. ఒక్క స్థానానికి మినహా మిగిలిన అన్ని స్థానాలకు అభ్యర్థులను జనసేన ప్రకటించింది.

# వైసిపికి ఆమంచి రాజీనామా

(మొదటిపేజీ తరువాయి)

తగిలింది. జిల్లాలో ఇప్పటివరకూ కీలక నేతగా ఉన్న ఓ మాజీ ఎమ్మెల్యే ఆమంచి ఆ పార్టీకి గుడ్ బై చెప్పేశారు. వైసీపీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తు న్నట్లు ప్రకటించారు. తాను ఆశించిన టికెట్ దక్కకపోవడంతో ఆయన వైసీపీని వీడారు. ఈ నెల 9న తన అనుచరులతో భేటీ అయి భవిష్యత్ కార్యాచరణ ప్రకటించనున్నారు. బాపట్ల జిల్లాలోని పర్చూరు నియోజకవర్గానికి ప్రస్తుతం ఆమంచి ఇన్‌ఛార్జ్‌గా ఉన్నారు. అయితే చీరాల నియో జకవర్గం నుంచి ఆయన సీటు ఆశిం చారు. కానీ జగన్ మాత్రం కరణం వెంకటేష్‌కు టికెట్ కేటాయించారు. దీంతో కొంతకాలంగా అసం తృప్తిగా ఉన్న ఆమంచి.. ఇవాళ వైసీపీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో వైసీపీకి కీలక సమయంలో గట్టి ఎదురుదెబ్బ తగిలిన ట్లయింది.మరోవైపు ఈ నెల 9న అనుచరులతో ఆమంచి కృష్ణమోహన్ భేటీ ఏర్పాటు చేశారు. ఇందులో చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటించనున్నట్లు ఆమంచి వెల్లడించారు. బాపట్ల జిల్లాలో ఇప్పటికే వైసీపీకి గడ్డు పరిస్థితులు ఎదురవుతున్నాయన్న అంచనాల నేపథ్యంలో ఆమంచి కూడా విపక్షంతో చేరితే మరిన్ని ఇబ్బందులు తప్పకపోవచ్చు.

# ఉల్లి ఎగుమతులపై నిషేధం

(మొదటిపేజీ తరువాయి)

ప్రజలకు అందుబాటులో ఉండేలా చేసేందుకు కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. గతేడాది డిసెంబర్ నెలలో ఉల్లిపై కేంద్రం ఆంక్షలు విధించింది. ఇది మార్చి 31 వరకు కొనసాగుతుందని చెప్పింది. అయితే, ఈ తేదీ రాకుముందే నిరవధికంగా నిషేధాన్ని పొడగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఉల్లి ఎగుమతి చేసే దేశంగా ఉన్న భారత్, పలు దేశాల దౌత్యపరమైన అభ్యర్థన తర్వాత ఎగుమతికి అనుమతించింది. బంగ్లాదేశ్‌కు 50,000 టన్నులు, భూటాన్‌కు 550 టన్నులు, బహ్రెయిన్‌కు 3,000 టన్నులు, మారిషస్‌కు 1,200 టన్నులు, యుఎఇకి 14,400 టన్నుల ఎగుమతులకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. 2023-24లో భారతదేశం యొక్క రబీ (శీతాకాలంలో పెరిగిన) ఉల్లి ఉత్పత్తి 19.3 మిలియన్ టన్నులుగా అంచనా వేయబడింది, ఇది మునుపటి సీజన్‌లో 23.6 మిలియన్ టన్నుల కంటే దాదాపు 18 శాతం తక్కువగా ఉంది. ఉల్లిపాయల వార్షిక ఉత్పత్తిలో రబీలోనే 72-75 శాతం పంట వస్తుంది. 2024-25లో 500,000 టన్నుల అత్యవసర నిల్వల కోసం ప్రభుత్వం ఏప్రిల్ 1 నుండి మార్కెట్ ధరలకు రైతుల నుండి ఉల్లిపాయలను సేకరించడం ప్రారంభించింది. ఈ బఫర్ స్టాక్ ఉల్లి ధరలను స్థిరీకరించడానికి ఉపయోగపడుతుంది. గతేడాది పెరుగుతున్న ఉల్లిధరల్ని నియంత్రించడానికి సుమారు 6,00,000 టన్నులను కొనుగోలు చేసి సబ్సిడీ ధరలకు విక్రయించింది.

# మన భవిష్యత్ నిర్ణయించే ఎన్నికలు..

(మొదటిపేజీ తరువాయి)



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రసంగించారు. తిరుపతి జిల్లా పరిధిలో గురువారం మేమంతా సిద్ధం బస్సు యాత్ర కొనసాగింది. సాయంత్రం నాయుడుపేటలో జరిగిన బహిరంగ సభలో సీఎం జగన్ ప్రసంగించారు. ‘ఇవి కేవలం ఎమ్మెల్యేలు, ఎంపీలను ఎన్నుకునేందుకు జరుగుతున్నవి కావు. పేద సామాజిక వర్గ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలు. ఈ ఓటు కేవలం ప్రజా ప్రతినిధుల్ని ఎన్నుకునేందుకు కాదు.. మన తలరాతను, మన భవిష్యత్తులను మనంతట మనమే రాసుకునేందుకని గుర్తు ఉంచుకోండని సీఎం జగన్ గుర్తు చేశారు. ఎన్నికలు రెండు భావజాలాలు.. పేదల అనుకూల భావజాలం, పెత్తందారుల అనుకూల భావజాలం మధ్య జరుగుతున్న సంఘర్షణ. అన్ని వర్గాలకు మనం మంచి చేశాం. 75 శాతం నా అని పిలుచుకునే సామాజిక వర్గాలకు డీబీటీ ద్వారా నేరుగా అకౌంట్లలో నగదు జమ చేసి లబ్ది అందించాం. పెన్షన్లను మూడు వేల రూపాయాలకు పెంచుకుంటూ వచ్చాం. ఒకటో తేదీన వలంటీర్ల రూపంలో పెన్షన్లు ఇంటి వద్దకే అందించాం. అలాంటిది.. తన మనిషితో ఫిర్యాదు చేయించి పెన్షన్ల పంపిణీన్ని అడ్డుకున్నది చంద్రబాబు. పేదలకు ఇళ్ల పట్టాలు అందవద్దని కోర్టులకు వెళ్లారు. పేదల భవిష్యత్తు కొరకు.. అండగా తోడుగా నిలబడేందుకు మీరంతా కూడా సిద్ధమా? అని అడుగుతున్నా అని సీఎం జగన్ మరోసారి ప్రశ్నించారు. రాజకీయాలు నిజంగా దిగజారిపోయాయి. చెడిపోయాయి. ఏ స్థాయికి అంటే.. అవ్వాతాతలకు ఇంటి వద్ద ఇచ్చే పెన్షన్లను.. తాము చెబితేనే చంద్రబాబునాయుడు ఆపించారని అహంకార ధోరణితో వాళ్ల పార్టీ ఎమ్మెల్యేల అభ్యర్థులు చెప్పారు. సిగ్గు లేకుండా చెప్పుకుంటున్నారో చూస్తున్నాం. చంద్రబాబు దుర్మార్గం వల్లే 31 మంది అవ్వా, తాతలు ప్రాణాలు కోల్పోయారు. చంద్రబాబును హంతకుడు అందాం.. అంతకంటే దారుణంగా చెబుదామా?. వలంటీర్ వ్యవస్థతో చంద్రబాబు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. రాష్ట్రంలో 66 లక్షల మంది పెన్షన్లు అందుకుంటున్నారు. జూన్ 4వరకు ఓపిక పట్టండి. మళ్లీ మన ప్రభుత్వమే రాబోతోంది. తొలి సంతకం వలంటీర్ వ్యవస్థపైనే చేసి.. పెన్షన్ల పంపిణీ కొనసాగిస్తాం అని సీఎం జగన్ ప్రకటించారు. తెలుసా చంద్రబాబు.. తెలుసా యెల్లో ముఠా.. మీ జగన్ ఏం చెబుతాడో తెలుసా?. జగన్‌కు నా తోబుట్టువులుగా భావించే అక్కచెల్లెమ్మలు ఉన్నారు. నన్ను మనసారా ఆశీర్వదించే పేద అవ్వాతాతలు ఉన్నారు. నన్ను జగన్ మామా అని ప్రేమగా పిలిచే నా చిన్నారులు ఉన్నారని గర్వంగా చెబుతాడు ఈ జగన్. వీళ్లంతా నా వాళ్లు. వీళ్ల భవిష్యత్తు మార్చడం కోసం 58 నెలలుగా అడుగులు పడ్డాయి. గర్వంగా ఈ విషయం చెబుతున్నాని అన్నారు. అయ్యా చంద్రబాబు.. నువ్వు 14 ఏళ్లు, మూడుసార్లు సీఎం అని చెబుతావ్ కదా. మరి అన్నేళ్లు చేశానని చెప్పుకుంటూ.. నీ పేరు చెబితే ఒక్కటంటే ఒక్క మంచిగానీ, సంక్షేమ పథకం ఎవరికైనా గుర్తొస్తుందా?.. పైగా చంద్రబాబుకి గుర్తొచ్చేది.. వెన్నుపోటు అని సింబాలిక్‌గా సైగతో చూపించారు సీఎం జగన్. మనకు కోట్ల మంది అభిమానులు ఉంటే.. ఆ యెల్లో ముఠాకు పొరుగు రాష్ట్రం నుంచి అభిమానులు ఉన్నారు. ఇలాంటి రాజకీయాలు చేసేవాళ్లు మనకు అవసరమా?.. అని ప్రశ్నించారు. వీళ్ల మోసాల నుంచి పేదల భవిష్యత్తును కాపాడుకోవడంలో స్టార్ క్యాంపెయినర్లుగా మారి.. ప్రతీ ఇంట్లో నుంచి ఆ స్టార్‌క్యాంపెయినర్లు వందల మందికి విషయాలు చెప్పాలి. అలా చెప్పించడానికి మీరంతా సిద్ధమా?.. సిద్ధమే అయితే.. జేబుల్లోంచి సెల్‌ఫోన్లు బయటకు తీసి టార్చ్ లైట్ వెలిగించి గట్టిగా చెప్పండి.. పేదవాడి భవిష్యత్తు కోసం.. వారి అబద్ధాలు, మోసాలు, చీకటి రాతల మీద యుద్ధానికి మేమంతా సిద్ధం అని చెప్పండి. విశ్వసనీయతకు, విలువలకు ప్రతీకగా మనం.. మోసాలు, కుట్రలు మరో వైపు యుద్ధం జరుగుతోంది. ఈ ఎన్నికలు.. మన ఓటుతో రాబోయే ఐదేళ్లు అధికారం ఇస్తారు. ఈ అధికారంతో మన తలరాతలు మారుతాయి. అందుకే 175కి 175 ఎమ్మెల్యేలు.. 25 పార్లమెంట్ సీట్లతో.. డబుల్ సెంచరీ కొట్టడానికి సిద్ధమా?. మరో రెండు నెలల్లో మళ్లీ మీ బిడ్డ? అధికారం చేపట్టేందుకు మీ దీవెనలు, ఆశీస్సులు కావాలని అన్నారు. తిరుపతి ఎంపీ అభ్యర్థిగా గురుమూర్తి.. నాకు తమ్ముడిలాంటివాడు. మంచివాడు.. సౌమ్యుడు. సూళురుపేట నుంచి సంజీవయ్యన్న.. నాకు అన్నలాంటివాడు. మంచివాడు..సౌమ్యుడు. తిరుపతి నుంచి అభినయ్.. యువకుడు, ఉత్సాహ వంతుడు.. మంచి చేయడానికి అడుగులు వేసేందుకు తాను సిద్ధం అని ముందుకు వచ్చాడు. గూడురు నుంచి మురళన్న.. మీ అందరికి ఇది వరకే పరిచయం ఉన్న వ్యక్తి. సౌమ్యుడు. సత్యవేడు నుంచి రాజేష్. నాకు తమ్ముడిలాంటి వాడు. మంచివాడు. సౌమ్యుడు. కాళహస్తి నుంచి మధును . చూడడానికి మొరటు.. కానీ, మనిషి మంచోడు. మనసు వెన్న. వెంకటగిరి నుంచి రాము.. నాకు స్నేహితుడు కూడా. మంచివాడు.. సౌమ్యుడు.. సర్వేపల్లి శాసనసభ్యుడు, మంత్రి నా సహచరుడు.. అన్ని రకాలుగా దగ్గరివాడు.. అంతకంటే ఎక్కువ. కష్టకాలంలో పార్టీ బాధ్యతలు తాను భుజాన వేసుకుని నిలబడ్డాడు గోవర్ధనన్న.. మీ అందరి ఆశీస్సులు, చల్లని దీవెనలు ఈ అభ్యర్థులపై ఉంచాలని ప్రార్థిస్తున్నా అని సీఎం జగన్ కోరారు.మన గుర్తు తెలియనివాళ్లు.. ఎవరైనా మిగిలి ఉంటే.. గుర్తు ఫ్యాన్. ప్రతీ ఒక్కరికీ చెబుతున్నా.. ఫ్యాన్ మీద వేసే రెండు ఓట్లు రాబోయే ఐదు సంవత్సరాల్లో ఇవాళ్టి మీ బతుకులంటే ఇంకా మంచిగా చేస్తాను అని మాటిస్తున్నా. మీ బిడ్డకు తోడుగా ఉండడండి అని కోరుతూ సెలవు తీసుకుంటున్నా.. అని నాయుడుపేట మేమంతా సిద్ధం బహిరంగ సభ ద్వారా సీఎం జగన్ పిలుపునిచ్చారు.

# ప్రజలకు సేవ చేయాలి..

(మొదటిపేజీ తరువాయి)

వేయవద్దని అతని చెల్లి కోరుతున్నారు. హత్యలు, శవరాజకీయాలు చేసేవారు ప్రజలకు కావాలా? రాష్ట్రాన్ని కాపాడుకోవడానికే మిత్రపక్షంతో వచ్చి కూటమిగా జట్టుకట్టాం.వాలంటీరు వ్యవస్థకు నేను వ్యతిరేకం కాదు. కానీ, రాజకీయ పార్టీకి మద్దతు ఇవ్వొద్దు.. ప్రజలకు సేవ చేయాలని కోరుతున్నా. మా ప్రభుత్వం వచ్చాక వాలంటీరు వ్యవస్థను కొనసాగిస్తాం. సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పింఛన్లు ఇచ్చే వీలుంది. ఎండలో సచివాలయానికి వెళ్లడం వల్ల ఒకరిద్దరు చనిపోయారు. ఇలాంటి ఘటనలు జరగకుండా పింఛన్లు ఇవ్వాలని కోరుతున్నా. వైకాపా ఇవ్వలేకపోతే తెదేపా వచ్చాక రూ.4వేల చొప్పున పింఛను ఇస్తామన్నాం. భయపడి నిన్న డబ్బులు విడుదల చేశారు. ప్రశ్నిస్తే గొడ్డలిని చూపి బెదిరిస్తున్నారు. మీ (వైకాపా) పార్టీకి గొడ్డలి గుర్తు పెట్టుకోండి.. కానీ, రాష్ట్రాన్ని శ్మశానం చేయొద్దు. రాజమహేంద్రవరం పార్లమెంట్ పరిధిలో జనసేన రెండు చోట్ల పోటీ చేస్తోంది. ఎంపీ అభ్యర్థిగా పురందేశ్వరి పోటీ చేస్తున్నారు. మిగిలిన ఐదుస్థానాల్లో ఒక సీటు భాజపాకు ఇచ్చాం. దానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. ఫ్యాన్‌ను ముక్కలు చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.తెదేపా కూటమి ప్రభుత్వం వచ్చాక సంపద సృష్టించి పేదలకు పంచుతాం.

వంద రోజుల్లో గంజాయి, డ్రగ్స్, జే బ్రాండ్ మద్యం ఉండవు. ఇసుక కొరత ఉండదు. విద్యుత్ ఛార్జీలు పెరగవు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తాం. రైతు కూలీల కోసం అవసరమైతే ప్రత్యేక కార్పొరేషన్ పెట్టి వారిని ఆదుకుంటామని హామీ ఇస్తున్నా. నేను టిడ్కో ఇళ్లు ఇస్తే.. ప్రజల్ని జగన్ ఇబ్బందులకు గురి చేశాడు. మా ప్రభుత్వం ఏర్పాటు కాగానే పేదలకు రెండు సెంట్ల భూమి ఇస్తాం. ఇప్పటికే ఇచ్చిన స్థలాల్లో ఇల్లు కట్టించి మీ రుణం తీర్చుకుంటా” అని చంద్రబాబు చెప్పారు.

# అసలు కథ ముందుంది..

(మొదటిపేజీ తరువాయి)

ఆయన అన్నారు. గురువారం బీహార్ రాష్ట్రంలోని జముయ్‌లో జరిగిన ప్రచార ర్యాలీలో ప్రధాని ప్రసంగించారు. బీజేపీ, ఎన్డీయేలకు అనుకూల పవనాలు బీహార్‌లో మాత్రమే కాదని, దేశంలో మారుమూల అంతా వినిపిస్తున్నాయని ప్రధాని చెప్పారు. గత 10 ఏళ్లలో జరిగిన అభివృద్ధి కేవలం ట్రైలర్ మాత్రమే అని, ఇంకా చేయాల్సింది చాలా ఉందని ఆయన చెప్పారు.ప్రతిపక్ష ఇండియా కూటమిపై విమర్శలు గుప్పిస్తూ.. రైల్వేలో పేదలకు ఉద్యోగాలు ఇపిస్తానమని భూముల్ని కాజేసే వారు బీహార్ ప్రజలకు ఎప్పటికీ మేలు చేయలేరని మండిపడ్డారు. ప్రస్తుతం బీహార్ రాష్ట్రంలో వందేభారత్ వంటి అధునాతన రైళ్లు తిరుగుతున్నాయని చెప్పారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో ప్రపంచ దృష్టిలో భారత్ బలహీన దేశంగా ఉండేదని, ఇప్పుడు ప్రపంచ నాయకుడిగా ఎదిగిందని మోడీ అన్నారు. కాంగ్రెస్, ఆర్జేడీ పాలనలో దేశ ప్రతిష్ట మసకబారిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ హయాంలో భారతదేశాన్ని బలహీన, పేద దేశంగా భావించారు. ఈ రోజు ప్రపంచానికి భారత్ దారి చూపించే స్థితికి ఎదిగిందని చెప్పారు.భారత్ ప్రపంచంలోనే 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని అన్నారు. కాంగ్రెస్, ఆర్జేడీలు మాజీ సీఎం, భారతరత్న కర్పూరీ ఠాకూర్‌తో సహా రాష్ట్ర ప్రముఖుల్ని అవమానించాయని ప్రధాని ఆగ్రహం వ్యక్తం చేశారు. మా హయాంలో 500 ఏళ్ల రామమందిర కల నెరవేరిందని, రామ మందిర నిర్మాణాన్ని ఆపేందుకు కాంగ్రెస్, ఆర్జేడీలు ప్రయత్నించాయని మోడీ ఆరోపించారు.

**బెంగాల్ అకృత్యాలను బిజెపి మాత్రమే నిలవరించగలదు**

బెంగాల్‌లో మహిళలపై జరిగే దారుణాలు భారతీయ జనతా పార్టీ మాత్రమే నిలువరించగలదని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. తప్పు చేసిన వారిని జైలుకు తరలిస్తామని తేల్చి చెప్పారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ బిజీగా ఉన్నారు. పశ్చిమ బెంగాల్‌లో గల కూచ్ బెహార్‌లో గురువారం నాడు ప్రచారం చేశారు. మమతా బెనర్జీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. సందేశ్ ఖాళి ఘటనను ప్రధాని మోదీ ఉదహరించారు.

# సందేశ్‌ఖాలీ ఘటన..

(మొదటిపేజీ తరువాయి)

టీఎంసీ నేత షేక్ షాజహాన్, అతని అనుచరులు దోపిడీ, భూ కబ్జా, లైంగిక వేధింపుల గురించి బయటకు వచ్చిన సంగతి తెలిసిందే. షాజహాన్ నుంచి టీఎంసీ ప్రభుత్వం కాపాడటం సరికాదని అభిప్రాయ పడింది. ’సందేశ్ ఖాళిలో జరిగిన దారుణాలపై దాఖలైన ఒక్క అఫిడవిట్ నిజమైనా సరే సిగ్గుచేటు. పశ్చిమ బెంగాల్‌లో అసలు మహిళలకు రక్షణ ఉందా..? మహిళల వేధింపులకు సంబంధించి ఒక్క అఫిడవిట్ రుజువు అయినా సరే రాష్ట్రానికి ఉన్న పేరు పోతుంది. ఇందుకు సందేశ్ ఖాళి జిల్లా యంత్రాంగం, అధికార పార్టీ నైతిక బాధ్యత వహించాల్సి ఉంటుంది అని’ చీఫ్ జస్టిస్ టీఎస్ శివజ్ఞానం ఆగ్రహం వ్యక్తం చేశారు. సందేశ్ ఖాళిలో జరిగిన దారుణాలు వెలుగులోకి వచ్చిన తర్వాత ప్రధాన నిందితుడు షేక్ షాజహాన్‌ను అరెస్ట్ చేయడంలో పోలీసులు నిర్లక్ష్యంగా ఉన్నారు. అన్ని వర్గాల నుంచి ఒత్తిడి రావడంతో 55 రోజుల తర్వాత అరెస్ట్ చేశారు. ఆ అంశంపై సీజే శివజ్ఞానం మండిపడ్డారు. ’నిందితుడుని పట్టుకునేందుకు ఇంత సమయం ఎందుకు పట్టింది. షాజహాన్‌ను పట్టుకునేందుకు 55 రోజులు ఎక్కడ పరుగెత్తారు. దాగుడు మూతలు ఎక్కడ ఆడారు. మీరు కళ్లు మూసుకుంటే ప్రపంచం నల్లగా మారదు అని’ సీజే తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్‌లోని సందేశ్‌ఖాలీ గ్రామం ఇటీవల వార్తల్లో నిలిచిన విషయం తెలిసిందే. అధికార తృణమూల్ కాంగ్రెస్ కు చెందిన షాజహాన్ షేక్, అతడి అనుచరులు.. మహిళలపై అకృత్యాలకు పాల్పడటమే గాక, వారి భూములను బలవంతంగా లాక్కొన్నట్లు వచ్చిన ఆరోపణలు దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపాయి. ఈ ఘటనలపై దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన సందర్భంగా మమతా బెనర్జీ ప్రభుత్వంపై కలకత్తా హైకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. పౌరుల భద్రతకు ముప్పు ఏర్పడితే.. అందుకు ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత అని స్పష్టంచేసింది. ఈ వివాదంపై దర్యాప్తు జరిపించాలని దాఖలైన అఫిడవిట్‌లపై స్పందిస్తూ.. ‘అఫిడవిట్ లో పేర్కొన్న ఒక్క విషయం నిజమైనా, అందులో ఒక శాతం వాస్తవమున్నా అది సిగ్గుచేటు. అధికార పార్టీ, స్థానిక యంత్రాంగం అందుకు పూర్తి నైతిక బాధ్యత వహించాలి‘ అని ఘాటు వ్యాఖ్యలు చేసింది. అలాగే అరెస్టు తప్పించుకునేందుకు షాజహాన్ షేక్ కొంతకాలంపాటు అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. 55 రోజుల పాటు షాజహాన్ పరారీలో ఉండడంపై కోర్టు అసహనం వ్యక్తంచేసింది. ఫిబ్రవరి నెలలో పోలీసులు అతడిని అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ కేసు న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. ఇదిలాఉంటే, షాజహాన్ అకృత్యాలకు ఎదురొడ్డి నిలిచిన రేఖా పత్రా.. అక్కడి మహిళలు చేపట్టిన ఆందోళనలకు నాయకత్వం వహించారు. అతడి అనుచరుల బెదిరింపులకు లొంగకుండా ధైర్యంగా ముందుకొచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయడమే గాక.. కోర్టులో వాంగ్మూలం ఇచ్చారు. ఆమెకు బెంగాల్‌లోని బసిర్‌హట్ స్థానం నుంచి భాజపా టికెట్ ఇచ్చిన సంగతి తెలిసిందే.

# ఎపిని మనమే కాపాడాలి

(మొదటిపేజీ తరువాయి)

భువనేశ్వరిని కలిసేందుకు భారీగా టీడీపీ కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లా డుతూ.. రాష్ట్ర అభివృద్ధి కోసం చంద్రబాబు రాత్రింబవళ్లు కష్టపడ్డారన్నారు. వైసీపీ రాక్షసపాలనలో టీడీపీ కార్యకర్తలను చంపడం, హింసించడం, ఇబ్బందులు పెట్టడం అలవాటుగా మారిందని విమర్శించారు. వైసీపీ చేసే ప్రతీ తప్పును చంద్రబాబుపై నెట్టేస్తున్నారని మండిపడ్డారు. గంజాయి, ఇసుక, భూకబ్జాలు, కల్తీ మద్యం మాఫియా ముఠాలలో ఏపీని వైసీపీ ముందు వరుసలో నిలబెట్టిందని భువనేశ్వరి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా.. నిజం గెలవాలి యాత్రలో భాగంగా ఈరోజు ఉదయం జిల్లాలకు చేరుకున్న భువనేశ్వరి ముందుగా నగరంలోని 44 డివిజన్ చమ్మ మియాపేటకు చేరుకున్నారు. ఈ సందర్భంగా చెంద్రాయుడు అనే భాదితుడి కుటుంబాన్ని పరామర్శించారు. చెంద్రాయుడు చిత్రపటానికి పూల మాలవేసి భువనేశ్వరి పరామర్శించారు. కడప, నంద్యాల పార్లమెంటు నియోజకవర్గాల్లో భువనేశ్వరి నిజం గెలవాలి పర్యటన సాగనుంది. కడప, ప్రొద్దుటూరు, డోన్, నంద్యాల, శ్రీశైలం, పాణ్యం, నందికొట్కూరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో భువనమ్మ పర్యటించనున్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టు సమయంలో మనస్తాపానికి గురై మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలను పరామర్శించనున్నారు. ఈరోజు నుంచి మొదలయ్యే టూర్‌లో 12 మంది కార్యకర్తల కుటుంబాలను భువనేశ్వరి పరామర్శించనున్నారు. నందికొట్కూరులో 1, పాణ్యంలో 2, శ్రీశైలంలో 3, నంద్యాలలో 2, డోన్‌లో 2, ప్రొద్దుటూరులో 1, కడపలో 1 కుటుంబాలను భువనేశ్వరి పరామర్శిస్తారు.

# మద్యం కేసులో కవితే అసలు సూత్రధారి

- అవినీతి కేసుల్లో ఆడవారికి బెయిల్ ఇవ్వరాదు
- అప్రూవర్‌కు బెదరింపులు..ఆధారాలు ధ్వంసం
- కవితపై కోర్టులో ఇడి వాదనలు
- సోమవారానికి తీర్పును వాయిదా వేసిన కోర్టు



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 4 :** ఢిల్లీ మద్యం కేసులో అరెస్ట్ అయి ప్రస్తుతం తిహార్ జైల్లో ఉన్న ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్‌పై రౌజ్ అవెన్యూ కోర్టులో వాదనలు ముగిశాయి. ఈడీ దాఖలు చేసిన కౌంటరుపై కవిత తరపు న్యాయవాదులు రిజాయిండర్ దాఖలు చేశారు. కుమారుడి పరీక్షల దృష్ట్యా మధ్యంతర బెయిల్ ఇవ్వాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. కవిత తరపున మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై సీనియర్ న్యాయవాది అభిషేక్ మనూ సింఘ్వీ కోర్టులో వాదనలు వినిపించారు. బెయిల్ ఇస్తే ఆధారాలు, సాక్షులను ప్రభావితం చేస్తారని ఈడీ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. కవితకు వ్యతిరేకంగా చాలా ఆధారాలు ఉన్నాయి. ఢిల్లీ మద్యం కుంభకోణానికి కవితే ప్రణాళిక రచించారు. ఆమె తన ఫోన్ డేటాను డిలీట్ చేశారు. దర్యాప్తులో అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేదు. పది ఫోన్లు ఇచ్చినా అన్నీ ఫార్మాట్ చేసే ఇచ్చారు. నోటీసులు ఇచ్చిన తర్వాత 4 ఫోన్లను కవిత ఫార్మాట్ చేశారు. నిందితులు వందల డిజిటల్ డివైజ్‌లను ధ్వంసం చేశారు. అప్రూవర్‌గా మారిన వ్యక్తిని కవిత బెదిరించారు. తనకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పవద్దని బెదిరించారు. ఆమె చిన్న కుమారుడు ఒంటరి కాదు. సోదరుడు, కుటుంబ సభ్యులు తోడుగా ఉన్నారు. కుమారుడి పరీక్షల కోసం మధ్యంతర బెయిల్ అడిగారు. కొన్ని పరీక్షలు ఇప్పటికే పూర్తయ్యాయి అని ఈడీ తెలిపింది. వాదనల అనంతరం రౌజ్ అవెన్యూ కోర్టు తీర్పును రిజర్వు చేసింది. సోమవారం తీర్పు వెలువరించనున్నట్టు న్యాయమూర్తి తెలిపారు. ఏప్రిల్ 20న రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై వాదనలు వింటామని కోర్టు తెలిపింది. ఈ కేసులో ప్రధాన సూత్రధారి ఎమ్మెల్సీ కవిత అని ఆరోపించారు. కుమారుడికి పరీక్షల నేపథ్యంలో మధ్యంతర బెయిల్ ఇవ్వాలని ఒక పిటిషన్, మధ్యంతర బెయిల్‌పై ఒక పిటిషన్‌పై విదానలు వినిపిస్తున్నారు అభిషేక్ మను సింఘ్వీ. బెయిల్ పిటిషన్‌పై వాదనల సందర్భంగా ఈడీ తన వాదనలు బలంగా వినిపించింది. అవినీతి కార్యకలాపాల్లో ఉన్న మహిళకు బెయిల్ ఇవ్వకూడదని ఈడీ బలంగా వాదించింది. ఒకవేళ బెయిల్ ఇస్తే ఆధారాలు, సాక్ష్యాలను ప్రభావితం చేస్తారని కోర్టుకు తెలియజేసింది. కవితకు వ్యతిరేకంగా అనేక ఆధారాలు ఉన్నాయని ఈడీ స్పష్టం చేసింది. లిక్కర్ స్కామ్‌ను ప్లాన్ చేసిందే కవిత అని ఆరోపించారు. ఫోన్ డేటా మొత్తాన్ని డిలీట్ చేశారని ఆరోపించారు. తాము అడిగిన ప్రశ్నలకు కూడా సమాధానం ఇవ్వలేదన్నారు. అప్రూవర్‌గా మారిన వ్యక్తిని తనకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పవద్దంటూ కవిత బెదిరించారని ఆరోపించారు.



విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం కండ్రిక సెంటర్ నుంచి డివిజన్ పాదయాత్రలో పాల్గొని ఇంటింటికి తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాలు మరియు టీడీపి మ్యానిఫెస్టోలో ఉన్న పథకాలను ప్రజలకు వివరించిన జనసేన బిజెపి బలపరిచిన విజయవాడ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కేశినేని శివనాథ్(చిన్ని) విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ జనసేన బిజెపి బలపరిచిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బోండా ఉమామహేశ్వర రావు మరియు సెంట్రల్ నియోజకవర్గ జనసేన నాయకులు బొలిశెట్టి వంశీకృష్ణ తదితరులు..





# అంతర్రాష్ట్ర సరిహద్దులో పటిష్ట నిఘా

- డబ్బు, మద్యం, గంజాయి తదితరాల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు
- ఎన్‌టీఆర్, ఖమ్మం జిల్లాల అధికారుల మధ్య మంచి సమన్వయం
- ఎథికల్ ఓటింగ్ ప్రాధాన్యంగా ప్రణాళికాయుత చర్యలు
- ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

**విజయవాడ, ఏప్రిల్ 4 (ఆంధ్రపత్రిక):** స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత వాతావరణంలో ప్రలోభాలకు తావులేని వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు కృషిచేయడం జరుగుతోందని.. అంతర్రాష్ట్ర సరిహద్దు వెంబడి ప్రత్యేక చెక్‌పోస్ట్‌లతో నిఘాను పటిష్టం చేసినట్లు ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. గురువారం తిరువూరు, రాజుపేట శ్రీరస్తు కన్వెన్షన్ సెంటర్‌లో ఎన్‌టీఆర్ జిల్లా, ఖమ్మం జిల్లాల అంతర్రాష్ట్ర సరిహద్దుల సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రెండు జిల్లాల కలెక్టర్లు ఎస్.డిల్లీరావు, వి.పి.గౌతమ్, ఎన్‌టీఆర్ జిల్లా సీపీ కాంతిరాణా టాటా, ఖమ్మం జిల్లా సీపీ సునీల్ దత్‌తో పాటు సరిహద్దు నియోజకవర్గాల ఆర్‌వోలు, రెవెన్యూ, పోలీస్, ఎక్సైజ్, రవాణా, ఐటీ, కమర్షియల్ ట్యాక్స్, జీఎస్‌టీ, అటవీ, బ్యాంకింగ్ తదితర శాఖల నోడల్ అధికారులు పాల్గొన్నారు. ఆంధ్రా, తెలంగాణ సరిహద్దు వెంబడి నగదు, మద్యం, గంజాయి, విలువైన వస్తువులు తదితరాల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసే విషయంలో ఇప్పటికే తీసుకున్న చర్యలు, కొనసాగించాల్సిన చర్యలు, రెండు జిల్లాల మధ్య సమన్వయం, సహకారంపై చర్చించారు. ఈ సందర్భంగా ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ఈసీఐ ఎథికల్ ఓటింగ్‌తో పాటు ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేందుకు స్వేచ్ఛాయుత వాతావరణాన్ని కల్పించేందుకు అత్యంత ప్రాధాన్యమిస్తున్న నేపథ్యంలో ఆ దిశగా కృషిచేస్తున్నట్లు తెలిపారు. ప్రలోభాలకు తావులేని వాతావరణంలో ఎన్నికలను ప్రజాస్వామ్య స్ఫూర్తితో నిర్వహించేందుకు ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్‌టీఆర్, ఖమ్మం జిల్లాల సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగిందని వెల్లడించారు. రెండు జిల్లాల డీఈవో, సీపీలతో పాటు వివిధ విభాగాల నోడల్ అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. సిటిజన్ ఫ్రెండ్లీగా ఎన్‌ఫోర్స్‌మెంటు విభాగాలు కార్యకలాపాలు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. రాజుపేట అష్టలక్ష్మీ టెంపుల్ చెక్‌పోస్టు, గంపలగూడెం రాజవరం చెక్‌పోస్టు, నూతిపాడు చెక్‌పోస్టులతో పాటు అటువైపు ముత్తగూడెం, ఖాజీపురం చెక్‌పోస్టుల వద్ద నిఘాను కట్టుదిట్టం చేసినట్లు వివరించారు. పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు ఎదురయ్యే సవాళ్లను రెండు జిల్లాల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎదుర్కోనున్నట్లు తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్ బృందాలు (ఎఫ్ఎస్‌టీ), స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు (ఎస్ఎస్‌టీ) క్రియాశీలంగా పనిచేస్తున్నాయని.. రెండు జిల్లాల ఉన్నతాధికారులు, నోడల్ అధికారులు ఇదేవిధమైన సహకారాన్ని ఎన్నికలు ముగిసేవరకు కొనసాగించనున్నట్లు తెలిపారు. జిల్లాకు మంచి సహాయ సహకారాలు అందిస్తున్న ఖమ్మం జిల్లా అధికారులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ డిల్లీరావు పేర్కొన్నారు.

**సరిహద్దు గ్రామాలపై ప్రత్యేక దృష్టి: సీపీ కాంతిరాణా టాటా**

ఎన్‌టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ కాంతిరాణా టాటా మాట్లాడుతూ డబ్బు, మద్యం వంటి వాటి అక్రమ రవాణాను అడ్డుకునేందుకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిలువరించేందుకు ఖమ్మం జిల్లా అధికారుల సహాయ సహకారాలతో సరిహద్దు గ్రామాలపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. పోలీస్, సెబ్, రెవెన్యూ, ఎక్సైజ్, అటవీ, బ్యాంకింగ్ తదితర ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాల మధ్య సమన్వయానికి ప్రత్యేక సమాచార మార్పిడి ఏర్పాట్లు చేయడం జరిగిందని.. ప్రస్తుతమున్న చెక్‌పోస్టుల వద్ద నిఘాతో పాటు వివిధ ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలను ముమ్మరం చేస్తున్నట్లు వెల్లడించారు. డబ్బు, మద్యంతో పాటు గంజాయి అక్రమ రవాణాను అడ్డుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అవసరం మేరకు అదనపు చెక్‌పోస్టులను ఏర్పాటు చేయనున్నామని.. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ల పరిధిలో ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్లు సీపీ కాంతిరాణా టాటా వెల్లడించారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ మాట్లాడుతూ గతేడాది తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎన్‌టీఆర్ జిల్లా నుంచి అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులను ఏర్పాటు చేయడం, సమాచార మార్పిడి, డ్రై డే, ఎన్‌ఫోర్స్‌మెంటు తదితరాల్లో మంచి సహకారం లభించిందని.. ఇదే రకమైన సహకారాన్ని ఈ ఎన్నికల సమయంలో ఎన్‌టీఆర్ జిల్లాకు అందించడం జరుగుతుందని తెలిపారు. రెండు జిల్లాల మధ్య పరస్పర సహకారానికి ఈ సమావేశం మంచి వేదిక అని ఖమ్మం కలెక్టర్ వి.పి.గౌతమ్ పేర్కొన్నారు. ఖమ్మం సీపీ సునీల్ దత్ మాట్లాడుతూ ధన బలం, కండ బలం రహిత శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని.. సరిహద్దు వెంబడి నిఘా విషయంలో రెండు జిల్లాల మధ్య పటిష్ట సమన్వయం ఉన్నట్లు తెలిపారు. స్థానిక అధికారుల సహకారంతో అసాంఘిక శక్తులకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. డబ్బు, మద్యం, గంజాయి వంటి అక్రమ రవాణాను నిలువరించేందుకు ప్రధాన రహదారులతో పాటు డొంక రూట్ల పైనా దృష్టిసారిస్తున్నట్లు ఖమ్మం సీపీ సునీల్ దత్ పేర్కొన్నారు. ఎన్‌టీఆర్ జిల్లాకు సహాయ సహకారాలు అందిస్తున్న ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, సీపీ సునీల్ దత్‌లను ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, సీపీ కాంతిరాణా టాటాలు సత్కరించారు. సమావేశంలో తిరువూరు ఆర్‌డీవో కె.మాధవి, నందిగామ ఆర్‌డీవో ఎ.రవీంద్రరావు, జగ్గయ్యపేట ఆర్‌వో జి.వెంకటేశ్వర్లు, ఖమ్మం అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్, అడిషనల్ డీసీపీ ప్రసాద్‌రావు, ఎన్‌టీఆర్ జిల్లా పోలీస్ నోడల్ అధికారి ఎం.కృష్ణమూర్తినాయుడు, ఎన్నికల వ్యయం నోడల్ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, ఎల్‌డీఎం కె.ప్రియాంక, రెండు జిల్లాల పోలీస్, రెవెన్యూ, ఎక్సైజ్, ఎన్నికల వ్యయం, రవాణా తదితర విభాగాల నోడల్ అధికారులు పాల్గొన్నారు.



# టీడీపీలో చేరిన వాలంటీర్లు

**విజయవాడ, ఏప్రిల్ 4 (ఆంధ్రపత్రిక):** వైసీపీ ప్రభుత్వ అరాచకాలు నచ్చక విజయవాడ రూరల్ మండలం అంబాపురం గ్రామానికి చెందిన ఆరుగురు వాలంటీర్లు తమ ఉద్యోగాలకు రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. వారందరికీ గన్నవరం నియోజకవర్గ టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు ఆయన కార్యాలయంలో టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంబాపురం సర్పంచి గండికోట సీతయ్య, మాజీ ఎంపీపీ తోడేటి రూబేను ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన వాలంటీర్లు వచ్చే ఎన్నికల్లో వైసీపీకి గుణపాఠం చెబుతామన్నారు. జగన్ ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలు ధ్వంసమయ్యాయని మండిపడ్డారు. అటు సంక్షేమం, ఇటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇచ్చే టీడీపీనే రాబోయే ఎన్నికల్లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. గన్నవరంలో యార్లగడ్డ వెంకట్రావు విజయానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

**50 మంది వైసీపీ నాయకులు:**

అంబాపురం సర్పంచి గండికోట సీతయ్య, మాజీ ఎంపీపీ తోడేటి రూబేను ఆధ్వర్యంలో వైసీపీ గ్రామ సచివాలయ కన్వీనర్ పేట్ల నాగరాజు, గొడ్డళ్ల డీవీ, నక్కనబోయిన రాఘవులు, గొడ్డళ్ల రాము, వడ్డేశ్వరపు మరియదాస్, కుందేటి దావిద్, దాసరి కోటేశ్వరరావు, దేవరపల్లి యాహోను, కొక్కిలిగడ్డ సురేంద్ర, కొక్కిలిగడ్డ ప్రసాద్, గూడేల ప్రభాకర్, శోభరాణి, దేవరపల్లి జ్యోతి, దప్పలపురి సునీత, నందిపాముల సరోజిని, కొర్లపాటి సునీత, కే.అరుణ, అశాజ్యోతి, సలోమి, వజ్రమ్మ, రాజి, బొడ్డు సౌందర్య మరో 25 కుటుంబాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరగా.. యార్లగడ్డ వెంకట్రావు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**టీడీపీలో చేరిన చాగంటిపాడు గ్రామ వైసీపీ అధ్యక్షులు:**

ఉంగుటూరు మండలం చాగంటిపాడు గ్రామ వైసీపీ అధ్యక్షులు పెరటి అనిల్ బాబు టీడీపీ చేరగా.. వారికి యార్లగడ్డ వెంకట్రావు టీడీపీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.



# నిజాన్ని కొంత కాలమే దాచగలరు

**మూడు రాజధానుల గుడారం గుట్టు బయటపడింది**

**అమరావతి బహుజన ఐకాస బాలకోటయ్య వ్యాఖ్య**



**విజయవాడ, ఏప్రిల్ 4(ఆంధ్రపత్రిక):** ప్రజా రాజధాని అమరావతిలో భూములు ఇచ్చిన రైతులు చేపట్టిన ఉద్యమానికి వ్యతిరేకంగా, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రోత్సాహంతో, ప్రభుత్వ సొమ్ముతో బాపట్ల ఎంపీ నందిగామ సురేష్ సారథ్యంలో దాదాపు 1300 రోజులపాటు డబ్బులు ఇచ్చి మూడు రాజధానుల గుడారం నిర్వహించారని, ఇప్పుడా గుడారం గుట్టు కాస్త బయటపడిందని అమరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాలకోటయ్య వ్యాఖ్యానించారు. గురువారం ఆయన మీడియాకు ప్రకటన విడుదల చేశారు. నిజాన్ని కొంత కాలమే దాచగలరని, పూర్తి కాలం దాచలేరన్న సత్యం మరోమారు రుజువైందన్నారు. బహుజన పరిరక్షణ సమితి పేరుతో రాజధాని బయట ప్రాంతాలకు చెందిన నిరుపేదలకు ఇళ్ల పట్టాల ఆశ పెట్టి మూడు రాజధానుల పేరిట శిబిరం నిర్వహించారని, ఈ విషయాన్ని రాజధాని రైతులతో పాటు తాము వందల సార్లు చెప్పినా, ప్రభుత్వం, చౌకబారు మేధావులు ప్రజలు మూడు రాజధానులను కోరుతున్నారని అసత్య ప్రచారం చేసినట్లు గుర్తు చేశారు. ఈ శిబిరంపైనే దాడికి వెళ్లారని, కృష్ణాయపాలెం గ్రామానికి చెందిన ఎస్సీలపై, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి, చేతులకు బేడీ వేసి, బస్సుల్లో తిప్పి, 30 రోజులు పాటు జైల్లో పెట్టారని గుర్తు చేశారు. శిబిర నిర్వాహకులు గురున్నాథం తెలుగు దేశం పార్టీలో చేరుతూ, ప్రభుత్వం తమను నమ్మించి శిబిరం పెట్టేలా చేసిందని, తామంతా మోసపోయామని చెప్పటమే మూడు రాజధానుల శిబిరం లోగుట్టుగా ఆయన అభిప్రాయపడ్డారు.

మూడు రాజధానుల మూర్ఖపు విధానాలతోనే వైకాపా అధికారాన్ని కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని, చేతులు కాలాక ఆకులు పట్టుకొని లాభమేమీ ఉండదన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్క ప్రాంతమూ, మూడు రాజధానులు కావాలని కోరుకోవడం లేదని, కేవలం మూడు ప్రాంతాల్లో విభజన మంటలు రాజేసి, అందులో రాజకీయ చలి కాగేందుకు ముఖ్యమంత్రి తపన పడ్డారని చెప్పారు. మూడు ప్రాంతాల మధ్య భావోద్వేగాలు రెచ్చ కొట్టి, అమరావతిని తద్వారా తెలుగుదేశం పార్టీని బూచిగా చూపించి, మరోమారు ప్రజల నుంచి ఓట్లు కొల్లగొడదామన్న లక్ష్యం తోనే ముఖ్యమంత్రి ఐదేళ్లపాటు మూడు ముక్కలాటకు కుట్రలు చేసినట్లు బాలకోటయ్య ధ్వజమెత్తారు.





తూర్పు నియోజకవర్గ వైయస్సార్సీపీ ఎన్నికల జోనల్ కార్యాలయం ప్రారంభించిన ఎంపీ కేశినేని నాని, ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ తదితరులు..

# టిడిపి ప్రభుత్వంలో మహిళలకు ఆర్టీసీలో ప్రయాణం ఉచితం



**విజయవాడ రూరల్, ఏప్రిల్ 4(ఆంధ్రపత్రిక):** టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నట్లు గన్నవరం నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావ్ సతిమణి జ్ఞానేశ్వరి తెలిపారు. విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు గ్రామంలోని రాజుల కాలనీ, చాగంటి వెంకటప్పయ్య వీధిలో గురు వారం సాయంత్రం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె ఇంటింటికి తిరుగుతూ తెలుగు దేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను, గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి వెంకట్రావ్ చేపట్టబోయే సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టిడిపి విజయ ఢంకా మోగిస్తుందని అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఇంటికి సంవత్సరమే మూడు గ్యాస్ సిలిండర్ ఉచితంగా ఇవ్వటంతో పాటు, తల్లికి వందనం పేరుతో ఇంట్లో చదువుకునే పిల్లలందరికీ ఒక్కొక్కరికి 15 వేల రూపాయలు చొప్పున ఇస్తామన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక, మౌలిక వసతులు మెరుగుపడాలంటే టిడిపి ప్రభుత్వం రావాలని అభిప్రాయపడ్డారు.

రానున్న ఎన్నికలలో ప్రజలందరూ టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థుల కు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాజకీయాల్లోకి వచ్చిన తన భర్త వెంకట్రావ్‌కు సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నాభిగాని కొండయ్య, రేగళ్ళ రాజా, అద్దేపల్లి సాంబ, కొంగన రవి, బొమ్మసాని అరుణ, జనసేన నాయకులు తిప్పా రాజేశ్వరి, టీడీపీ నాయకులు సాయి రామరాజు, పట్టపు చంటి, తుపాకుల శివలీలా, దూళిపూడి దుర్గాప్రసాద్, సూర్య కుమార్, పుట్టి నాగరా జు, బీజేపీ నియోజక వర్గ ఇంచార్జి డా.ఫణి, కళ్లేపల్లి నాగరాజు, గంధం గోవర్ధన్, కూనపరెడ్డి నాని, జనసేన నాయకులు కొడెమల రవి తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com